
RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 291, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 25 - జనవరి - 2026 , వెల రూ.5/-







# కేసీఆర్, కేటీఆర్ నా ఛాలెంజ్‌కు సిద్ధమా?

## కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయి

- ★ కేటీఆర్, హరీశ్‌రావు సహా అందరినీ సాక్షులుగా పిలిస్తే... అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరు
- ★ ప్రభుత్వ ఒత్తిడికి లొంగితే సిట్ అధికారులకు ఉన్న క్రెడిబిలిటీ పోతుంది
- ★ కేటీఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదని, ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్ నా ఛాలెంజ్ కు సిద్ధమా?
- ★ దేవుడి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేసే ధైర్యం ఉందా



హైదరాబాద్: కేటీఆర్, హరీశ్‌రావు సహా అందరినీ సాక్షులుగా పిలిస్తే... అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. మిగతా 2లో

## కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి




- ❄ అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందన్న షర్మిల
- ❄ రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని విమర్శ
- ❄ మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్న

కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. మిగతా 2లో


## టెండర్లపై విచారణకు సిద్ధం

హరీశ్‌రావు లేఖ రాస్తే 2014 నుంచి ఇప్పటిదాకా సింగరేణి కాంట్రాక్టులపై సిట్ దర్యాప్తు చేయిస్తా
సైట్ విజిట్ నిబంధన భారాస ప్రభుత్వ హయాంలోనే వచ్చింది
సృజన్‌రెడ్డి భారాస మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డికి అల్లుడు
ఆయనకు సీఎం రేవంత్‌రెడ్డితో ఏం సంబంధం?
ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్: తెలంగాణ ఏర్పడిన 2014 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు సింగరేణి సంస్థలో టెండర్ల కేటాయింపులన్నింటిపై విచారణ చేయించడానికి సిద్ధంగా ఉన్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. హరీశ్‌రావు తనకు లేఖ రాస్తే అవసరమైతే సిట్ వేసి విచారణ చేయిస్తానని స్పష్టం చేశారు. 'సింగరేణి టెండర్ల కేటాయింపుల్లో సైట్ విజిట్ సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన పెట్టి కాంగ్రెస్ వాళ్లు దోచుకుతిన్నారని హరీశ్‌రావు అంటున్నారు. ఈ నిబంధన 2018 నుంచి ఉంది. భారాస ప్రభుత్వ హయాంలోనే వచ్చింది' అని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో సింగరేణిలో 5 టెండర్లు కేటాయించగా వాటిలో మిగతా 2లో

## అప్పుడు మేం అలస్కాను యూఎస్‌కు అమ్మేశాం: పుతిన్



గ్రీన్‌లాండ్‌ను ఎలాగైనా చేజిక్కించుకోవాలని చూస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఊహించని మద్దతు లభించింది.

గ్రీన్‌లాండ్‌ను ఎలాగైనా చేజిక్కించుకోవాలని చూస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఊహించని మద్దతు లభించింది. ఇప్పటివరకూ అమెరికా- గ్రీన్‌లాండ్ అంశంపై మిగతా 2లో

## మరో నాలుగైదేళ్ళల్లో ఉద్యోగాలు పోతాయి..బిల్ గేట్స్

ప్రపంచం చాలా మారిపోయింది. టెక్నాలజీ రోజురోజుకూ పెరిగిపోతోంది. ముఖ్యంగా ఏఐ వచ్చాక పరిస్థితులు అంతా తల్లకిందులు అయిపోయాయి.



ప్రపంచం చాలా మారిపోయింది. టెక్నాలజీ రోజురోజుకూ పెరిగిపోతోంది. ముఖ్యంగా ఏఐ వచ్చాక పరిస్థితులు అంతా తల్లకిందులు అయిపోయాయి. మిగతా 2లో






## ఈనారి, సి.ఆర్.పి లకు శిక్షణా కార్యక్రమం



నేటిశుభోదయ-గోకవరం.: మండల కేంద్రమైనా గోకవరం మండల మహిళ సమాఖ్య భవనం నందు మండలం మహిళ సమాఖ్య అధ్యక్షులు అరుణకుమారి,రామనమ్మలక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ శిక్షణ తరగతులకు జిల్లా డిపిఎం



వై.జనార్ధనరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న కార్యక్రమము వినియోగించుకొనుటకు గ్రామస్థాయిలో ప్రతి పేద మహిళ అవసరాలను గుర్తించి వారికి కావలసిన అవసరాలు చేయూత అందించేందుకు ఈనారి, సిఆర్పిల వ్యవస్థను నిర్వహిస్తున్నారన్నారుస్వయం సహాయక సంఘములోని ప్రతి మహిళ చెల్లించిన పొదుపు, అప్పులు మొత్తం మొబైల్ లో తెలుసుకునుటకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమమునకు మన డబ్బులు- మన లెక్కలు అనే యాప్ ద్వారాతెలుసుకోవచ్చు అన్నారు. ఈ విధానమునంత ఈనారీలు,సీఆర్పీల ద్వారా సంఘ సభ్యులకు వారి యొక్క సెల్ ఫోన్ కి మెసేజ్ వెళ్లే విధంగా తయారు చేయడం జరిగిందన్నారు. మండలంలోని మొత్తం 1861 స్వయం సహాయక సంఘాలు ఉన్నయని ఈ సంఘాల నుండి మొత్తం180 మందిని ఈనారీలను,104 సిఆర్పి లను ఎంపిక చేసి ఈ నెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ట్రైనింగు ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ ట్రైనింగ్ లో ఏపిఎం ఎ.జయంతిరాజు, సీసీలు సత్యనారాయణ నిర్మల్ కుమార్ కనకదుర్గ అకౌంటెంట్ అనూష పాల్గొన్నారు.

## గోదాములకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జయశంకర్



భూపాలపల్లి, నేటి శుభోదయ ::: జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా, మొగుళ్లపల్లి మండలం, పాత ఇస్సీపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న 10,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కూడిన గోదాముల శంఖుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి పలు కీలక చర్యలు చేపడుతోందని తెలిపారు. పంట ఉత్పత్తి పెరిగిన నేపథ్యంలో రైతులు తమ పంటను సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు



ఆధునిక గోదాముల అవసరం ఎంతో ఉందని, ఆ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా గిడ్డంగుల సామర్థ్యాన్ని పెంచుతున్నామని అన్నారు. పాత ఇస్సీపేట గ్రామంలో నిర్మించనున్న ఈ 10,000 మెట్రిక్



టన్నుల గోదాములు పూర్తయ్యాక, ఈ ప్రాంత రైతులకు పంట నిల్వ, మార్కెటింగ్ పరంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. గోదాముల ఏర్పాటుతో రైతులు తక్కువ ధరలకు పంట అమ్మాల్సిన పరిస్థితి తగ్గి, సరైన సమయంలో మెరుగైన ధరలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా, పంట నష్టం తగ్గి, రైతుల ఆదాయం పెరగడంలో ఈ గోదాములు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా మారాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, గిడ్డంగులు, మార్కెట్ యార్డులు, ప్రాసెసింగ్ యూనిట్లు వంటి మౌలిక సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తుమ్మల వివరించారు. రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా మంత్రి తుమ్మల కి గ్రామస్తులు, రైతులు ఘన స్వాగతం పలికారు.

## సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి

### త్రాగు నీరు, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జాతరలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

### అందరూ సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలి



స్టేషన్ ఘనపూర్, నేటి శుభోదయ ::: జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, జాతర కమిటీ చైర్మన్, స్థానిక సర్పంచులు సమన్వయంతో పని చేసి సమ్మక్క సారలమ్మ జాతరలను విజయవంతంగా పూర్తి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. వేలేరు మండలం పీచర గ్రామంలో జరిగే మినీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధిత శాఖల అధికారులు, స్థానిక సర్పంచులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ మినీ సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని జాతర కమిటీకి, అధికారులకు సూచించారు. జాతర స్పెషల్ ఆఫీసర్ గా ఎంపీడివో బాధ్యతలు తీసుకొని జాతర జరిగే నాలుగు రోజులు అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. జాతరలలో పారిశుధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలని, జాతర జరిగే ప్రాంతంలోని చుట్టు పక్కల





గ్రామాల నుండి పారిశుధ్య సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. నీటి సరఫరాలో, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాతరలో వెంటనే లైటింగ్ ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు ఇస్తానని తెలిపారు. అలాగే పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. అందరూ సమన్వయంతో పని చేసి జాతరలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు, జాతర కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, సర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు ఓటు వజ్రాయుధం కావాలి: అవగాహన ర్యాలీ




**(నేటి శుభోదయ):** నూజివీడు పట్టణం లోని కృష్ణాయూనివర్సిటీ పరిధిలో గల డాక్టర్ ఎంఆర్ అప్పారావు పీజీ సెంటర్ లో శనివారం నేషనల్ ఓటర్స్ డే నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ షేక్ అన్వర్ భాష, డాక్టర్ టి నాగరాజు లు మాట్లాడుతూ సామాన్యులు వజ్రాయుధంగా ఓటును వినియోగించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా మంచి నాయకుడిని ఎన్నుకొని, సమ సమాజాభివృద్ధికి ప్రతి ఓటరు కృషి చేయాలన్నారు. ఓటు ప్రాధాన్యత తెలియజేస్తూ అవగాహన ర్యాలీ చేపట్టామన్నారు.

# అభివృద్ధిలో పాలేరు నంబర్ వన్

### పేదల పాలిట ఆపద్బాంధవుడు మంత్రి పొంగులేటి

### 109 మందికి రూ.38.70 లక్షల సీఎంఆర్?ఎఫ్ చెక్కుల పంపిణీ

### మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గనిర్దేశంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో దూసుకెళ్తుందని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్?చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని మంత్రి నివాసంలో తిరుమలాయపాలెం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మొత్తం 109 మంది బాధితులకు రూ.38.70 లక్షల విలువైన చెక్కులను అందజేస్తూ పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**సాగు, తాగునీటిలో అగ్రగామి**

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రజలు, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేయాలని కోరారు.

**అంకితభావంతో పని చేయాలి**

నూతనంగా ఎన్నికైన సర్పంచ్?లు గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ ప్రాతినిధ్యం ఉంటే అభివృద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

### రవాణా, మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం

### బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అధిక నిధులు

### ఏలూరులో నల్లదిబ్బ రోడ్డు, ఎస్సీ మల్టీ పర్పస్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

### మూడు నెలల్లోనే హామీ నెరవేర్చిన ఎంపీ

ఏలూరు, నేటి శుభోదయ ::: కూటమి ప్రభుత్వంలో రోడ్లు, రైల్వే, డ్రైనేజీ, స్మశానవాటికలు వంటి రవాణా, మౌలిక సదుపాయాలకు




ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం ఉదయం ఏలూరు పట్టణంలోని నల్లదిబ్బ



రోడ్డు పనులకు,ఎస్సీ మల్టీ పర్పస్ హాల్ నిర్మాణానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. గత అక్టోబర్ చివరిలో స్థానిక ప్రజల కోరికమేరకు వన్ టౌన్ 1 అండ్ 2 డివిజన్లో పరిధిలో పర్యటించి, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తో కలిసి పట్టణంలో ఆధ్వానంగా మారిన నల్లదిబ్బ-సాయినగర్ రోడ్డును సందర్శించిన ఎంపీ, ఈ రోడ్డును త్వరలోనే బీటీ రోడ్డుగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. హామీ ఇచ్చినట్లుగానే మూడు నెలలు తిరగకుండానే, ఎంపీ లాడ్స్ నుంచి 50 లక్షల నిధులు కేటాయించి శనివారం శంకుస్థాపన కూడా చేయటం విశేషం. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ ఏలూరు పార్లమెంటు పరిధిలో దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గత అక్టోబర్ లో స్థానిక ప్రజలు ఇక్కడ సరైన రోడ్డు లేక పడుతున్న ఇబ్బందులను తన



దృష్టికి తీసుకురాగా, ఎంపీ నిధుల నుంచి కొత్తగా నిర్మించే ఈ నల్లదిబ్బ రోడ్డుకు నిధులు కేటాయించటం జరిగిందన్నారు. అనంతరం ఏలూరు జెబి పార్కు వద్ద 20 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో



నిర్మించే ఎస్సీ మల్టీ పర్పస్ హాల్ భవనానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ, దళితుల సంక్షేమానికి, సౌకర్యాలకు ఎన్ని నిధులైనా కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అన్ని సౌకర్యాలతో భవనం మంచిగా నిర్మించుకోవాలని, భవన నిర్మాణానికి అవసరమైతే మరో 20 లక్షలు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏలూరు అభివృద్ధికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేస్తున్న కృషిని కొనియాడారు.

## ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### ప్రతి మస్జిద్, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ

### రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్షించిన అదనపు కలెక్టర్


ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో



రంజాన్ మాసం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో, ముస్లిం ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులకు




సూచనలు జారీ చేశామని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద ఎక్కడైనా డ్రైయినేజి, అప్రోచ్ రోడ్డు గుంతల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. మసీదుల వద్ద హైమాస్ లైట్, వీధి దీపాల పని తీరు పర్యవేక్షించాలని, మసీదుల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. మసీదుల వద్ద వీధి కుక్కల బెడద ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మసీదు పరిసరాల ప్రాంతాల్లో కుక్కలకు, కోతులకు ఎట్టి పరిస్థితుల్లో ఆహారం పెట్టవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి మసీదు వద్ద ఓఆర?స్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. షాపులు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు




దగ్గర పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రస్తాన్ లలో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుద్ధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్రతి మసీదు వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ముస్లిం ప్రతినిధులతో అదనపు కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, పోలీస్ సిఐ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి


### ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు

### గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్ లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో ఉన్న గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్ లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బంగ్లాదేశ్ నుంచి జూట్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయని, రాబోయే రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు గన్ని బ్యాగుల ఇబ్బందులు రాకుండా మన రేషన్ షాపులు, గోడౌన్ నుంచి అందుబాటు లో ఉన్న స్టాక్ భద్రపర్చుకోవాలని అన్నారు. ప్రతి రేషన్ షాపు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత స్టాక్ సరఫరా చేశామో రికార్డు పరిశీలించి గన్ని



బ్యాగులు సరిగ్గా ప్యాకింగ్ చేసి రవాణా చేయాలని అన్నారు. రవాణ సమయంలో సంబంధిత వాహనాలను ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. గన్ని బ్యాగుల రవాణా సమయంలో ఒక రూట్ లో చివరి రేషన్ షాపు



నుంచి ముందు సేకరించాలని, ప్రతి రేషన్ షాపు నుంచి ఎం.ఎల్.ఎస్. పాయింట్ కు గన్ని బ్యాగులు తరలించాలని, అక్కడ రాత్రిపూట గన్ని బ్యాగుల స్టాక్ చోరీ కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. వానాకాలం లో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేందుకు రవాణా కాంట్రాక్టర్లు బాగా పని చేశారని అదనపు కలెక్టర్ ప్రశంసించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, గోడౌన్ మేనేజర్ లు, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సకల ప్రాణికోటికి శక్తినిచ్చే ప్రత్యక్ష దైవం సూర్యుడు



నేడు రథసప్తమి ( జనవరి 25 ) ఖమ్మం, నేటి శుభోదయ ::: సకల ప్రాణికోటికి శక్తిని, కాంతిని, ఆరోగ్యాన్ని ఇచ్చే ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ప్రకృతి లో కంటికి కనిపించే ప్రత్యక్ష దైవమైన సూర్యుడు ఆరోగ్య ప్రదాత అని, సూర్యారాధన చేయటం వల్ల ఆరోగ్య సిద్ధి, సుఖ సంతోషాలు లభిస్తాయని ఆయన తెలిపారు. రథసప్తమి ( మాఘ శుక్ల సప్తమి ) విశిష్టతను సూర్యనారాయణ ఈ పత్రికా ప్రతినిధికి తెలియజేసారు. సూర్యభగవానుడు ఏడు గుర్రాలరథం పై దక్షిణాయనం ముగించి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తూ ప్రపంచానికి వెలుగునిచ్చే పవిత్రదినమైన రథసప్తమినే సూర్యజయంతి గా పిలుస్తారు. ఈ సంవత్సరం రథసప్తమి సూర్యదేవునికి ప్రీతికరమైన ఆదివారం రావటం విశేషం. కశ్యపుడు, అదితి దంపతులకు సూర్యుడు జన్మించాడు. చర్మవ్యాధులు, అనారోగ్యసమస్యలను నివారించే శక్తి సూర్యునికి గలదు. రథసప్తమి నాడు ఏడు జిల్లేడు ఆకులను, రేగుఆకులను తలపై ఉంచుకొని స్నానం చేయటం వలన రోగాలు తగ్గి ఆరోగ్యం వృద్ధి చెందుతుంది. ఈ రోజు సూర్యోదయానికి ముందే నదీస్నానం లేదా ఇంటివద్దే పవిత్రస్నానం చేయటం వల్ల ఏడు జన్మల పాపాలు నశిస్తాయని భక్తుల విశ్వాసం. నవగ్రహాలలో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న సూర్యుడిని ' గ్రహరాజు ' గా పిలుస్తారు. జ్యోతిశాస్త్రం ప్రకారం సూర్యుడు ఆత్మకారకుడు, పితృకారకుడు మరియు అగ్ని తత్వానికి అధిపతి కావటం వల్ల శరీరానికి ఆరోగ్యవంతమగు చర్మం, ఎముకలకు పుష్టినిస్తాడు. సూర్యారాధన వల్ల జాతకంలోని గ్రహదోషాలు తొలిగి సకల శుభాలు కలుగుతాయి. ఈ రోజు సూర్యునికి ప్రీతిపాత్రమైన పాయసం ( క్షీరాన్నం ) నైవేద్యం గా సమర్పిస్తారు. సూర్యారాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.

### ఉజ్వల యోజన పథకం కింద బోనకల్ గ్రామంలో

## ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

**పొగరహిత వంటతో మహిళల ఆరోగ్యం మెరుగుపడుతుందని**

**బానోతు జ్యోతి బోనకల్ గ్రామ సర్పంచ్**

**దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 10 కోట్ల మందికి**

**ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ జరిగింది**

**గుగులోతు నాగేశ్వరరావు - బిజెపి నాయకులు**



బోనకల్ , జనవరి 24 ::**(నేటి శుభోదయ):** బోనకల్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన పథకం కింద అర్హులైన 10 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను శనివారం బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, సర్పంచ్ కొంద, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుగులోతు నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బోనకల్ గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పొగరహిత వంటతో మహిళల ఆరోగ్యం మెరుగుపడుతుందని, అలాగే వంట సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలకు ఉచిత గ్యాస్ కంపెనీ నిర్వహించడం జరిగిందని, కొత్తగా రేషన్ కార్డు వచ్చినారు అందరూ గ్యాస్ ఏజెన్సీ దగ్గరికి వెళ్లి ఆన్లైన్ చేయించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగుల నాగేశ్వరరావు జిల్లా నాయకులు వీరపనేని అప్పారావు, పెద్దలు గుండపునేని సుధాకర్ రావు , మోర్ల శీను , 2వ వార్డు సభ్యులు మరీదు శేషు, 6 వార్డు సభ్యులు అంతోటి సునీత ,11వ వార్డు సభ్యులు ఉప్పర శ్రీను,12వ వార్డు సభ్యులు షేక్ నౌషిక, షేక్ బాజీ ,జరుపుల శివకృష్ణ అంతోటి రవి ప్రసాద్,భారత్ గ్యాస్ ఏజెన్సీ శ్రీను లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు సక్రమంగా వినియోగిస్తే

**దేశ అభివృద్ధి కి దోహదం**

**ఎన్నికల సూపర్ వైజర్, ఆర్. ఐ. అజయ్ కుమార్**



విజయవాడ, జనవరి 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని దానిని సక్రమంగా వినియోగిస్తే దేశ అభివృద్ధికి దోహదపడుతుందని ఎన్నికల. కమిటీ సూపర్ వైజర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జి. అజయకుమార్ అన్నారు. శనివారం శ్రీ దుర్గమల్లేశ్వర సిద్దార్ధ మహిళా కళాశాలలో ఎన్. ఎస్. ఎస్. విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వి. సుబ్రహ్మణ్య కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు యువతకు ఒక ఆయుధం లాంటిదని



అన్నారు.ఓటు హక్కును వినియోగించుకుని అభివృద్ధి చేసే ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామ్రాజ్యం, బసవమ్మ, రాజేశ్వరి లను సత్కరించారు.ఓటు హక్కుపై నిర్వహించిన పోటీలు నిర్వహించామని తెలిపారు.అలాగే ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నిర్వహించిన ర్యాలీ లో వి. ఎం. సి సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్. ఆఫీసర్ డాక్టర్ కె. సరళ,టి. నాగరాణి, పి.శ్రీభారతి, సభ్యులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పాపం పసివాళ్ళు!..


**ఆదుకోవాలని ప్రజాధర్భార్ లో!.. - వేడుకోలు!..**



**వి.ఆర్.పురం,జనవరి24(నేటి శుభోదయ ప్రతినిధి) పేగు బంధం, కన్నప్రేమ,మమకారం,ఉన్నా!నిరుపేద కుటుంబం, ముక్కుపచ్చలారని ఈ పసిపిల్లలను,ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడు కొంటున్నారు. వివరాల్లోకి వెళ్తే పోలవరంజిల్లా రంప చోడవరం నియోజకవర్గం, వరరామచంద్రాపురం, మండలం, రేఖపల్లి, పంచాయతీ లోని గొల్లగూడెం గ్రామంలో మోడెం మహేష్, లక్ష్మి, దంపతులు అబ్బాయి,అమ్మాయి,ఇద్దరూ వికలాంగులే, కూలి చేస్తే జీవనం లేకుంటే పస్తులే!ఎన్నిసార్లు ధరఖాస్తు చేసుకున్నా కనికరించే నాధుడే కరువయ్యారు. మాటలు రావు,కాళ్ళుఉన్నా చచ్చుపడి పోయాయి,చేతులు ఉన్నా పని చేసే పరిస్థితి లేదు.వికిడిలోపం,జ్వరం వచ్చినా,ఇతరత్రా ఏమైనా వచ్చినా చెప్పుకోలేని ఇబ్బందులు,ధర్భార్ లోనైనా ఆదుకుంటారో లేదోనని ఆవేదన చెందుతున్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు,ఈనిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కన్నీటిపర్యవంతంతో వేడు కొంటున్నారు.**

## రైతులు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే పంటలనే సాగు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ఖమ్మం, వరంగల్, నేటి శుభోదయ ::: రైతులు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మొగుళ్లపల్లి మండలం పాత విస్సిపేట గ్రామంలో రూ.13 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మార్కెట్ గోదాం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఎకరాలు పామాయిల్ సాగుకు అనుకూలమైన భూములు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఆశించిన స్థాయిలో పామాయిల్ సాగు జరగడం లేదని పేర్కొన్నారు. రైతులను ప్రోత్సహిస్తూ పామాయిల్ సాగు విస్తరణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పామాయిల్ పంటను నిక్కచ్చిగా మద్దతు ధర లభిస్తుందని ఇప్పటికే టన్నుకు రూ.20 వేలు చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటలు సాగు చేపట్టి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. పామాయిల్ సాగుకు ఎకరానికి సంవత్సరానికి రూ.51 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ కంపెనీలు లక్ష్యాల మేరకు పనిచేయాలని, నిర్దేశిత లక్ష్యాలు నెరవేర్చకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతాంగానికి ఇప్పటివరకు లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. 21 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. రైతులకు 3 వేల కోట్లు సన్నరకం ధాన్యానికి బోనస్ చెల్లించినట్లు తెలిపారు. 16 వేల కోట్ల వ్యయంతో ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్ గోదాం నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళ స్వయం సహాయక సంఘాలకు స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మార్కెట్ గోదాం నిర్మాణం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. తన ఎంపీ నిధుల ద్వారా భూపాలపల్లి నియోజకవర్గంలో రైల్వే లైన్, విద్యాలయాలు తదితర అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ కృషి చేస్తానని తెలిపారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటలకు సరైన మార్కెట్ ధరలు లభించని పక్షంలో పంట నిల్వ చేసుకునే సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుందని తెలిపారు. మెయిన్ రోడ్ నుండి గోదాము వరకు రహదారి సౌకర్యం కల్పించేందుకు 2 కోట్ల 50 లక్షల వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో మోడల్ మార్కెట్?తో పాటు మిర్చి పరిశోధన కేంద్రం, అదనపు సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు వరి, మిర్చి, పత్తి అధికంగా సాగు చేస్తుంటారని తెలి పారు. చిట్యాల, జడల్ పేటలో అదనపు గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. బుద్ధారం ప్రాంతంలో కూడా 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎరువులు, విత్తనాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల పక్షాన ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు మార్కెట్ గోదాం నిర్మాణం వల్ల పంట నిల్వ, విక్రయ సౌకర్యాలు మెరుగవుతాయని, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వేర్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్, డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, డీఆర్?డీఓ బాలకృష్ణ, డిఎఓ బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్, ఎంఆర? సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## నాయకుల, కార్యకర్తల గుండెల్లో నిలిసిపోయిన వ్యక్తి నారా లోకేష్

**కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి**



ఉయ్యూరు, జనవరి 24 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు నాయకుడిగా కార్యకర్తలు, నాయకుల గుండెల్లో నారా లోకేష్ నిలిచిపోయారని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్, వెలగపూడి శంకరబాబు లు అన్నారు. యనమలకుదురులోని ఎన్. టి. ఆర్. గార్డెన్స్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలలో పాల్గొని మాట్లాడారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా పార్టీ కార్యకర్తలను ఆర్థికంగా ఆదుకుంటూ భరోసాగా నిలిచారన్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తన దైన శైలిలో పోరాటం చేసి ఇవ్వగళం పాదయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా చేసి తెలుగుదేశం పార్టీకి యువతని దగ్గర చేసి ఇవ్వ గళం పాదయాత్రలో ఎన్ని అడ్డంకులు సృష్టించిన లెక్కచేయకుండా జోరు వాన పడిన లెక్కచేయకుండా బాగా ఎండ కాలంలో కూడా పాదయాత్ర చేస్తూ రాత్రి అయిన తెల్లవారుజాము వరకు ప్రజలతో మమేకమై మనగలమే ఇవ్వ గళం మై ఈ రాష్ట్రాన్ని దుష్ట శక్తుల నుంచి కాపాడటానికి తన రక్తం చెమట రూపంలో కార్చి ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీలతో ప్రభుత్వం ఏర్పాటు చేయటానికి కీలక పాత్ర పోషించిన నాయకుడు నారా లోకేష్ బాబు కార్యకర్తలని, నాయకుల్ని సమన్వయం చేసుకోవడంలో తండ్రికి తగ్గ తనయుడిగా పేరుగావించారన్నారు. పార్టీ కార్యకర్తకు ఎటువంటి కష్టం వచ్చినా లోకేష్ అన్న అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన వెంటనే స్పందించి కార్యకర్త కష్టాన్ని తన కష్టంగా భావించి సమస్య పరిష్కారానికి కృషి చేసే మా యువ నాయకుడు లోకేష్ గారు అన్నారు.జగన్ రెడ్డి పాలనలో గాడి తప్పిన ఆంధ్ర రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ రాష్ట్ర అభివృద్ధిలో తన ముద్ర వేసుకున్నారు అన్నారు.గూగుల్, కాగ్నిజెంట్ డేటా బేస్ లాంటి కంపెనీలను, అమరావతి లో ప్రతిష్టాత్మకమైన క్వాంటం వ్యాలీ ఆంధ్ర రాష్ట్రానికి తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారని, వీటి ద్వారా యువతకు సుమారు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై లోకేష్ గారు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, కూటమి ప్రభుత్వం తరపున చేస్తున్న కార్యక్రమాలు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాయన్నారు. ఆంధ్ర రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కోసం రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, నిరుద్యోగ సమస్య తీర్చడానికి చిన్న వయసులోనే నిరంతరం కృషి చేస్తూ, రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే విషయంలో రాజీ పడకుండా పగలనకా రే అనక కష్టపడుతూ ఆయన పుట్టిన రోజు కూడా విదేశాల్లో మన రాష్ట్రానికి పెట్టుబడులు పారిశ్రామికులను తీసుకొచ్చే విషయమై శ్రమిస్తూ రాత్రనక పగలనక కష్టపడుతూ రాష్ట్ర యువతకి ఉద్యోగ కల్పన ధ్యేయంగా పనిచేస్తున్న మన యువ నాయకులు లోకేష్ బాబు తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ, తన నూతన ఆలోచనలతో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పితా గోపీచంద్ మరియు మాజీ గ్రామ్ పార్టీ అధ్యక్షులు మొక్కపాటి శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షురాలు మల్లంపాటి విజయలక్ష్మి అన్నపూర్ణ మన్యం నాగలక్ష్మి భూఖ్య బిచ్చాలి బాజీలు బెజవాడ శివయ్య బలగం నాగరాజు సింగం సుబ్రహ్మణ్యం యి నాగరాజు సంపర శేఖర్ కుక్కిలిగాడ సంగీతరావు కందుల శివరాం మరియు ఓటమి నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డ్రైవర్స్ డే శుభాకాంక్షలు

**ప్రముఖ సంఘ సేవకుడు బజారు బిక్షపతి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 24: జాతీయ డ్రైవర్స్ డే సందర్భంగా ప్రముఖ డ్రైవర్ ఎండి హైమద్?కు విద్యార్థులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు బజారు బిక్షపతి విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు. భిక్షపతి మాట్లాడుతూ డ్రైవర్లు రోజువారీ జీవితంలో అందరికీ అందుబాటులో ఉంటూ, సమాజానికి అత్యంత ముఖ్యమైన సేవలు అందిస్తున్నారని, వారి కష్టతరమైన పనిని గుర్తించి ఈ రోజు ప్రత్యేకంగా గౌరవించాలని అన్నారు. హైమద్ ఎంతోకాలంగా ఆర్టీసీలో డ్రైవింగ్ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. డ్రైవర్ల భద్రత, రోడ్డు శిష్టాచారాల పాటింపు, సమాజ సేవలో వారి పాత్రను గుర్తుచేస్తూ, డ్రైవర్స్ డే వంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

### కోరుకొండ మండలంలో పలువురు బాధితులకు జనసేన పార్టీ 'నా సేన కోసం నా వంతు' రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి..పరామర్శ..!!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం మధురపూడి గ్రామానికి చెందిన ఆకుల నాగేశ్వరరావుని, ఆకుల గంగాప్రసాద్ని, దొండపాటి కిరణ్ని, ఆకుల సురేష్ని, ఆకుల వీరన్నని, డి.వెంకటేశ్వరరావుని అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని శనివారం జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి వారిని పలకరించారు. వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన ఆకుల అర్జునరావు ఇటీవల స్వర్గస్తులైనారని తెలుసుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అదేవిధంగా కోరుకొండ మండలం వెస్ట్





గానుగూడెం గ్రామానికి చెందిన దాకారపు నర్సాయమ్మ ఇటీవల స్వర్గస్తులైనారని తెలుసుకుని శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజీ షెడ్యూల్లో కూడా తరగని ఆత్మాభిమానం!..

**జనసేనఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఇంటికి!..**

**శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి!..**



వి.ఆర్.పురం,జనవరి24(నేటి శుభోదయ ప్రతినిధి): మన రంపచోడవరం,నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి, సుడిగాలి పర్యటన, హోడావిడి ప్రోగ్రామ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,పుట్టినరోజు శ్రీరామగిరి కొండపై శ్రీసీతారాముల,ఆలయంలోని,గర్భ గుడిసన్నిధిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,పేరు మీద పూజా కార్యక్రమాలు,అర్చన కార్యక్రమం,మండల కేంద్రంలో ప్రజా ధర్బార్,మరో పక్క వికలాంగుల పరామర్శలు,ఇంత బీజీ షెడ్యూల్ కూడా అంతులేని అభిమానం,మన జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,కుటుంబ సభ్యులతో సరదాగాకాసేపు,అద్భుతమైన అనురాగం,అమితమైన ప్రేమ ఆ కుటుంబం పై శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,చూపించే ప్రేమానురాగాల ముందు తన్మయత్వం చెందారు.కనీసం భోజనానికి కూడా సమయం లేని ఈ బిజీ షెడ్యూల్ లో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,రమ్య,దంపతులముద్దుల కూతురుతో మనశాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి, కొద్దిసేపు ముద్దాడారు.సమయం లేకున్నా అభిమానంఉంటే సమయం పెద్దసమస్య కాదని నిరూపించారు. ఈఅద్భుతమైన దృశ్యంమన వరరామచంద్రాపురంలో జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,రమ్య,దంపతులతో ముద్దుల కూతురు సాయికృష్ణ తల్లిదండ్రులు శ్రీనివాస్,ఉషారాణి, సాయికృష్ణ అక్క శిరీషా,కుమారులు మొక్షిత్,జోషిత్,సాయికృష్ణ చెల్లెలు,మనీషా, సాయికృష్ణ అత్త లక్ష్మీ,తో కొద్దిసేపు మాట్లాడారు. అందరిలో కలిసిపోయేతత్వం,శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవికే,సాధ్యం,వారి బాగోగులుతెలుసుకున్నారు.ఆత్మవిశ్వాసంతో పలకరించారు.



## పోలీసు సంక్షేమం మా బాధ్యత

**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



ఏలూరు, నేటి శుభోదయ ::: విధి నిర్వహణలో రేయింబవళ్ళు కష్టపడే పోలీసు సిబ్బందికి సరైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు 32వ డివిజన్? పరిధిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో 64.08 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించిన పోలీస్ విశ్రాంతి బ్యారక్స్ గదులకు శనివారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. ఏడాది వ్యవధిలోనే నిర్మాణాలు పూర్తి కావటం పట్ల ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.







## చేనేత కార్మికులకు నేతన్న రుణమాఫీ నిధుల విడుదల పట్ల హర్షం

### సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల చిత్రపటాలకు పాలాభిషేకం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ ఆఫీస్ నందు చేనేత కార్మికులకు రుణమాఫీ నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర తెలంగాణా ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు, 24 డివిజన్ కార్పొరేటర్ కమర్థపు మురళి మాట్లాడుతూ 2017 ఏప్రిల్ ఒకటి నుంచి నుండి 2024 మార్చి 31 వరకు తీసుకున్న వ్యక్తిగత రుణాలకు చేనేత కార్మికులను వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ కంపెనీల ఒత్తిడి నుండి విముక్తి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు . పాత అప్పులు తీరడం ద్వారా బ్యాంకుల నుండి తిరిగి కొత్త 'వర్కింగ్ క్యాపిటల్' పొందే అవకాశం కల్పించిందన్నారు . జిల్లాలో లబ్దిదారుల వివరాలు హనుమకొండ జిల్లాలో మొదటి విడతగా నిధుల జమ ప్రక్రియ పూర్తయింది . 6500 మందికి విడుదలైన మొత్తం రూ 49.90 కోట్లు ను జిల్లాలోని 1 ప్రధాన బ్యాంకుకు ఈ నిధులను బదిలీ చేసి నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది . ఈ రుణమాఫీ చేనేత కార్మికుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని , తిరిగి ఆత్మవిశ్వాసంతో వృత్తిని కొనసాగిస్తామని తెలుపుతూ పద్మశాలి అందరూ తరపున తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు , కార్పొరేటర్ తోట వీరభద్రం , పెండెం జనార్ధన్ , కుసుమ హనుమంతరావు , పులిపాటి సంపత్ , చందా వీరభద్రం , గూడూరు శ్రీనివాస్ , కాముని రమేష్ , సంగిశెట్టి సత్యనారాయణ , పెంటె వెంకటేశ్వర్లు , బండారు శ్రీనివాస్ , సాదు రమేష్ రెడ్డి , ప్రసన్న కృష్ణ , నాళ్ళశీ సతీష్ , మాసన శివ తదితరులు పాల్గొన్నారు .

## భారతరత్న కర్పూరి ఠాకూర్ నాయి సేవలు చిరస్మరణీయం

### నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్

### ఖమ్మంలో ఘనంగా బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ నాయి 102వ జయంతి ఉత్సవాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: నాయి బ్రాహ్మణ సమాజ ముద్దుబిడ్డ, భారతరత్న అవార్డు గ్రహీత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ నాయి గారి సేవలు చిరస్మరణీయమైనవని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ కొనియాడారు. ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత కర్పూరి ఠాకూర్ నాయి 102వ జయంతి ఉత్సవాలు శనివారం ఖమ్మం నగరంలోని నాయి బ్రాహ్మణ కమిటీ హాల్?లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ పాల్గొని కర్పూరి ఠాకూర్ నాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కర్పూరి ఠాకూర్ తన రాజకీయ జీవితాన్ని పూర్తిగా సామాజిక న్యాయం,



సమానత్వం కోసం అంకితం చేశారని తెలిపారు. బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, సామాజిక గౌరవం కల్పించేందుకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పేదల పాలిట నిజమైన ప్రజానాయకుడిగా కర్పూరి ఠాకూర్ నిలిచారని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని నాయి బ్రాహ్మణ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ గౌరవ సలహాదారులు దోమకొండ నాగేశ్వరావు, వర్కింగ్ ప్రెసిడెంట్లు తుపాకుల కృష్ణ, శ్రీపతి రామనాథం, ప్రచార కార్యదర్శి ఇల్లందుల కనకయ్య, స్టీరింగ్ కమిటీ సభ్యుడు గరిడేపల్లి నవీన్, ఈసీ మెంబర్ మాదారపు బిక్షంతో పాటు కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం చివర్లో కర్పూరి ఠాకూర్ నాయి ఆశయాలను కొనసాగిస్తూ, సమాజ సేవలో ముందుండాలని ప్రతిజ్ఞ చేశారు. జై నాయి -- జై జై నాయి. నాయి బ్రాహ్మణ ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది.

## సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో రక్త రుగ్మతలకు చికిత్స




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రాంతానికి చెందిన ఆరు సంవత్సరాల బాబు ప్రతినెల రక్తస్రావం అవుతూ ప్లేట్లెట్స్ పడిపోయి ఇబ్బంది పడుతున్న సమయంలో తల్లిదండ్రులు సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించగా అక్కడున్న వైద్య బృందం వెంటనే బోన్ మ్యారో పరీక్షలు నిర్వహించగా అప్లాస్టిక్ అనిమీయ గా నిర్ధారించడం జరిగిందని దీనికి ఆల్లో జెనిక్ బోన్ మారో ట్రాన్స్ప్లాంటేషన్ విజయవంతంగా నిర్వహించారు. సంవత్సరం తర్వాత తన ఆరోగ్యం నిలకడగా ఉందని సోమాజిగూడ యశోద హాస్పిటల్ డాక్టర్ అశోక్ కుమార్ ( హేమాటలజీ అండ్ బి.యం.టి ) ఖమ్మంలో జరిగిన యశోద మెడికల్ సెంటర్ సమావేశంలో తెలియజేశారు . హేమటాలజీ , బోన్ మరో ట్రాన్స్ ప్లాంట్ , లుకేమియా , లింఫోమా , మల్టీఫుల్ మైలోమ , అప్లాస్టిక్ అనీమియా , తల సేమియా , సికిల్ సెల్ డిసెస్ వంటి రక్త రుగ్మతలకు పెద్దలకు , పిల్లలకు సమగ్ర చికిత్స అందుబాటులో ఉందని పేర్కొన్నారు . ఇప్పటి వరకు 450 పైగా బోన్ మారో ట్రాన్స్ప్లాంటేషన్లు విజయవంతం చేసామన్నారు . దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయి హెమటాలజీ సేవలను అందించడమే లక్ష్యంగా యశోద హాస్పిటల్స్ ముందుకు సాగుతుందని తెలిపారు . ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ ప్రతినెల నాలుగో మంగళవారం హేమ అంకాలజీ డాక్టర్ అందుబాటులో ఉంటారని అన్నారు . సంపాదించాల్సిన నెంబర్ 7075172575 . ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ కుమార్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు .

## విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ




ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: 18 వేల రూపాయలతో గన్నవరం ప్రాథమిక పాఠశాలలోని 80 మంది విద్యార్థిని విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ అభినందనీయం అని వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. మహబూబాబాద్ వాస్తవ్యులు ఉపేందర్, రమేష్, అశోక్, అంజద్, యాదగిరి ల సహకారంతో 18 వేల రూపాయలతో వైరా మండలం గన్నవరం ప్రాథమిక పాఠశాలలోని 80 మంది విద్యార్థినీ విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ చేయడం నిజంగా అభినందనీయమని వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.లత పాఠశాలకు గత సంవత్సరం ఇదే మిత్రుల సహకారంతో విద్యార్థులకు షూస్ అందించి పాఠశాల అభివృద్ధిలో విశేషమైన కృషి చేశాని, పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరుగుదల గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి చాలా తేడా కనిపించిందని తెలిపారు.





పాఠశాలలోని విద్యార్థులు విద్యా ప్రమాణాలలో ముందు వరుసలో ఉన్నారని హెచ్ఎంని , స్టాఫ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ, గన్నవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ఏసు , ఎఎపిసి చైర్మన్ వజ్రమ్మ, పాఠశాల స్టాఫ్ శ్రీహరి, చంద్రశేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత కౌలు రైతుల భూములను సిపిఎం రాష్ట్ర పార్టీ పరిశీలన

### సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ. రంగారెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 24: సింగారం రెవెన్యూ పరిధిలో నంది వనపర్తి కుర్మిద్ద తాటిపర్తి గ్రామాల రక్షిత కౌలు రైతులు తర తరాలుగా సాగుచేస్తున్న 1400 ఎకరాల భూములను తేదీ 27-01-2016 న ఉదయం 10గంటలకు,1400 వందల ఎకరాల భూములు ఫ్యూచర్ సీటికి తీసుకోవాలన్న ప్రభుత్వ ప్రతిపాదన విరామించుకోవాలి శనివారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి యాదయ్య మాట్లాడుతూ సింగారం రెవెన్యూ పరిధిలో నందివనపర్తి తాటిపర్తి కుర్మిద్ద గ్రామాలల్లో సర్వే నంబర్ 148,164 , 219 ,243 లలో 1400 ఎకరాల భూమి 4 గ్రామాల రైతులు తరతరాలుగా సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు రక్షిత కౌలు దారుల చట్ట ప్రకారంగా 37 ఏ సర్టిపికెట్ ఇచ్చి 38ఈ ఇవ్వకుండా రైతులను మోసం చేసినారు ఎండోమెంటు అధికారులు భూ చట్టం రాకముందే టేనేంటూ సర్టిపికట్ 37ఏ ఇచ్చినారు 38ఈ టేనెంట్ సర్టిఫికెట్ ఇవ్వకుండా రైతులను మోసం చేసి ఓంకరేశ్వర దేవాలయం పేరు రాసి రైతులను నిలువెల్లున ధగ చేశారు. రైతులు ఈ భూములు నమ్ముకొని అభివృద్ధి చేసి భావులు తవ్వి మొటలు కొట్టి భూములు సాగుచేసినారు. తరువాత బోర్లు వేసి నారు కరంటు రైతుల పేరు వుంది అనేక హక్కులు కలిగి వున్నా రైతులకు పట్టాలు ఇవ్వకుండా సుదీర్ఘ కాలం అధికారంలో వున్నా కాంగ్రేస్ ప్రభుత్వం తర్వాత బిఆర?స్ ప్రభుత్వం మోసం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు అండగా ఉంటామని ఈ భూములు రైతులకు పట్టాలు చేస్తామని చెప్పి ఓట్లు వేసుకొని రైతులను మోసం చేసి కార్పొరేట్ శక్తులకోసం ఫ్యూచర్ సిటీ పేరుతో ఈ భూములనే నుమ్ముకొని జీవిస్తున్న రైతుల నోట్లో మట్టి కొట్టి అభివృద్ధి చేస్తారా ఇదేనా అభివృద్ధి అంటే అని ప్రభుత్వం పైన మండి పడ్డారు రైతులకు అండగా సిపిఎం పార్టీ అండగా ఉండి ఎన్ని పోరాటాలు చేసింది అని గుర్తు చేశారు ,27-01-2026 మా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ రైతుల భూములను పర్యటన చేస్తున్నారు కాబట్టి రైతులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రైతులకు విజ్ఞప్తి ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏ నర్సింహా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మండల నాయకులు జంగయ్య చందు తావు నాయక్ వెంకటయ్య జగన్ బాల్ రాజ్ లాజర్ మౌనిక విప్లవ్ కుమార్ తదితరులు వున్నారు.

## పవిత్ర రంజాన్ పండుగకు ప్రభుత్వ పరంగా సౌకర్యాలు అందించాలి : సయ్యద్ సాదిక్ అలీ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కలెక్టరేట్లో శనివారం జరిగిన పవిత్ర రంజాన్ మాస పండుగకు ఖమ్మం కార్పొరేషన్ పరిధి , మునిసిపల్ పరిధి ఖమ్మం జిల్లాలోని అన్ని ప్రాంతాల మసీదులో పారిశుద్ధ్య విద్యుత్ స్వచ్ఛమైన నీటి సౌకర్యాలు అందించే విధంగా చర్యలు గైకొనాలని ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పోలీస్ శాఖ ప్రత్యేకంగా మసీదు ప్రాంతాల్లోనే డివైడర్లు, యాక్సిడెంట్లు కాకుండా చూడాలని కోరారు. మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ ముజాహిద్ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ పరిసర ప్రాంతాల్లోని ముస్లిం మత పెద్దలతో ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి మాట్లాడుతూ గత సంవత్సరం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కొన్ని మసీదులకు మరమ్మత్తుల నిమిత్తం లక్ష రూపాయలు చొప్పున ప్రతి మస్జీద్ కు



ఇచ్చారని తెలిపారు. ఖమ్మం కార్పొరేషన్ లో ఉండి పాలేరు నియోజకవర్గం లో ఉన్న ఆరు మసీదులకు లక్ష రూపాయల నిధులు అధికారుల నిర్లక్ష్యం వల్ల అందలేదని అలాగే ఖమ్మం రూరల్ మండలంలో కూడా కొన్ని మసీదులకు లక్ష రూపాయల చొప్పున ఇవ్వడమైందని అలాగే పాలేరు నియోజకవర్గంలో మూడు మండలాలకు తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లోని ప్రతి మసీదుకు లక్ష రూపాయల చొప్పున గతంలో ఇస్తామని మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట ఇవ్వడం జరిగింది అని, ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని మసీదులకు పట్టణం, పల్లెటూరు మసీదులు అనే తేడా లేకుండా ప్రతి మసీదుకు మరమ్మత్తుల నిమిత్తం లక్ష రూపాయలు చొప్పున అందించాలని కోరారు . ఇఫ్తార్ దావతుల కోసం ఖమ్మం జిల్లాలోని ప్రతి మసీదుకు 40 వేల రూపాయలు అందించాలని ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులకు తెలియపరచాలని కోరారు . రఘునాథపాలెం మండల హెడ్ క్వార్టర్ లో మసీదు స్థలం, ఈద్గా స్థలం ,కబ్రస్థాన్ స్థలం లేకపోవడం చాలా బాధాకర విషయమని కనీసం చనిపోయిన వారిని ఎక్కడ ఖననం చేయాలో అర్థం కాని పరిస్థితి ఖమ్మం కార్పొరేషన్ కు ఆనుకొని నూతన మండల హెడ్ క్వార్టర్ రఘునాథపాలెం మండలంలో ఉందని తెలిపారు . నూతన మండలం ఏర్పడి ఐదేళ్లయిన స్థానిక మైనారిటీ సోదరులు ఖమ్మం కార్పొరేషన్ పై ఆధారపడుతున్నారని సాదిక్ అలీ ఆవేదన వ్యక్తపరిచారు. ఖమ్మం కార్పొరేషన్ లో మూడు షాదీఖానాలను నిర్మించాలని, కబరస్థాన్ కొరకు స్థలాలు కేటాయించి కాంపౌండ్ వాల్ నిర్మించాలని పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మసీదు ప్రాంతాలలో మెరుగైన సౌకర్యాలకు అందించాలని ఖమ్మం జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక నేలకొండపల్లి అధ్యక్షులు సుభాని, కూసుమంచి అధ్యక్షులు కలీం, తిరుమలయపాలెం సయ్యద్ సైదా, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నజీరుద్దీన్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక మోమినాన్ సలహాదారులు సయ్యద్ ఇస్మాయిల్, టూ టౌన్ ప్రాంత బాధ్యులు అల్లా భక్షి తదితరులు వినతి పత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

## బాధ్య త తో సురక్షితమైన ప్రయాణం సాగించాలి

### - సత్తుపల్లి ఇన్స్పెక్టర్




ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో శనివారం సత్తుపల్లి పట్టణంలోని జీవి షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ అతివేగం, మద్యం మత్తు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ జిల్లాలో ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని, కాబట్టి వాణిజ్య,వర్తక వ్యాపారులు తమ వద్ద పనిచేస్తున్న వారికి కూడ తమవంతు భాద్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు.



## 'పూర్తిస్థాయిలో 'టీబీ వ్యాధి' అంతానికి అందరూ సహకరించాలి'

### కనుపూరు 'ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో డాక్టర్ జ్ఞానచంద్ర..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె); కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలో 'ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎక్సరే క్యాంపు నిర్వహించడమైనది. దీనిలో భాగంగా కోరుకొండ పి.హెచ్.సి వైద్యాధికారి డా. జ్ఞానచంద్ర మాట్లాడుతూ టీబీ అంతానికి అందరూ సహకరించాలని కోరారు.



గ్రామాలలో "వలనరబుల్ గ్రూప్ ప్రజలలో డయాబెటిక్ మరియు పొగాకు ఉత్పత్తుల వాడే వారికి, మద్యపానం చేసేవారికి మరియు ఇతరత్రా వ్యాధులు ఉన్నవారికి, 60 సంవత్సరములు పై బడిన వారికి, గతంలో టిబి మందులు వాడిన వారికి, వారి కుటుంబ సభ్యులకు, కళ్లె పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే మొబైల్ హ్యాండ్ హెల్డ్ ఎక్సరే పరికరం తో అవసరమైన వారికి ఎక్సరే లు తీస్తున్న మన్నారు. 46 మందికి ఎక్సరేలు తీసి వ్యాధి నిర్ధారణకు చర్యలు చేపడుతున్నా మన్నారు. కావున దగ్గు, ఇతర టిబి లక్షణాలతో బాధపడుతున్న వారు పరీక్షలు చేయించు కోవాలని సూచించారు.అలాగే మొబైల్ ఐ సి టి సి కౌన్సిలర్ జి సుచిత్రప్రియ కౌన్సిలింగ్ నిర్వహించి, ఎల్.టి. హర్ష రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో అందరూ ప్రతిజ్ఞ చేసారు.ఈకార్యక్రమంలో ఎస్.టి.ఎస్. శ్రీనివాస్, అమృత, హెల్త్ అసిస్టెంట్ ఆర్.డి.ఎల్. రాజు, ఏ.ఎన్.ఎం. సంధ్యారాణి , ఆశాలు విజయ, కృష్ణవేణి, పరంజ్యోతి, పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు కొత్తగూడెంలో అపూర్వ స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు చేరుకున్నప్పుడు బీఆర?స్ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. ఎంపీ రవిచంద్ర తన జన్మదినం సందర్భంగా హైదరాబాద్ నుంచి ఖమ్మం ఆ తర్వాత




కొత్తగూడెం విచ్చేయగా పోస్టాఫీసు సెంటరులో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు,ఆయన కుమారుడు రాఘవ, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర ప్రముఖులు భారీ క్రేన్ సాయంతో గజమాల వేసి ఘన స్వాగతం పలికారు.ఆ తర్వాత ఊరేగింపుగా పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ చేరుకున్నారు.ఎంపీ రవిచంద్ర జన్మదినం సందర్భంగా పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటేశ్వర రావు,రాఘవ తదితరులు ఎంపీ రవిచంద్ర చేత భారీ కేక్ కట్ చేయించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజును పార్టీ నాయకులు కనకేష్ పటేల్,రాజు గౌడ్,కాపు కృష్ణ,నవతన్,డిష్ నాయుడు,శాంతినాయక్,అన్వర్ పాషా,చందూనాయక్, గోవాడ గుణచరిత్ తదితరులు శాలువాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

## వడ్డెర వృత్తిదారుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### వడ్డెర వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఇరుగొట్టి సాయిలు, పల్లపు విఘ్నేశ్.

### వడ్డెర వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 24: వడ్డెర వృత్తిదారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులు వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఇడ్డగొట్టి సాయిలు,పల్లపు విఘ్నేశ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెర వృత్తిదారుల సమస్యలపై నిరంతర పనిచేస్తున్నదని అన్నారు. దేశాన్నికి స్వాతంత్ర్య వచ్చి 70 సంవత్సరాలు దాటిన కూడ వడ్డెర సమస్యల ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందం ఉందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చేయడంలో విఫలం చెందారని అన్నారు. గుట్టలు,క్యార్వీలపై పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 4000 వేల సొసైటీలు ఉన్న వడ్డెర వృత్తిదారులకు నిధులు మంజూరు చేయడంలో విఫలం చెందాయని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి వడ్డెర వృత్తిదారులకు ఫింఛన్ల మంజూరు చేయాలని అన్నారు. వడ్డెర వృత్తిదారుల లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డె ఓబన్న జయంతి అధికారికంగా నిర్వహించిన తగ్గినంత నిధులు మంజూరు చేయాలని అన్నారు. వడ్డెర వృత్తిదారులకు ప్రమాదవశాత్తు మరణించిన వారికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కాల్లు,చేతులు విరిగిపోయిన వారికి 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వడ్డెర వృత్తిదారులకు భీమా సౌకర్యం కల్పించాల్సిన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర సోషల్ మిడియా కన్వీనర్ దేరంగుల రామకృష్ణ, రాష్ట్ర నాయకులు సూర రాజు,కోమ్మరాజుల శ్రీనివాసులు,నాయకులు గండికోట సత్యం,గండికోట కృష్ణ, పల్లపు మల్యాద్రి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బబాలికల పాఠశాలను తనిఖీ చేసిన డిపిఓ



నిజామాబాద్ జిల్లా రూరల్ ఇంచార్జి ప్రతినిధి, భీంగల్ మండలం, జనవరి 24 (నేటి శుభోదయ). : భీంగల్ మండలకేంద్రంలో గల కస్తూర్బ బాలికల పాఠశాలను మండల ప్రత్యేక అధికారి డిపిఓ శ్రీనివాస్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల వసతి, భోజనం మౌలిక సదుపాయాలను పరిశీలించి విద్యా ప్రమాణలు మెరుగుపరచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ మండల పరిషత్ అధికారి సంతోష్ కుమార్, పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గోదావరి పాల్గొన్నారు.

## బాలికల అభ్యున్నతికి కృషి చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 24 నేటి శుభోదయ: బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని కలెక్టర్



ఇలా త్రిపాఠి సూచించారు.జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ నగరంలో చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుండి ప్రధాన వీధుల మీదుగా న్యూ అంబేద్కర్ భవన్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది.బేటీ బచావో - బేటీ పడావో,బాలికలను రక్షిద్దాం అని నినాదాలు చేస్తూ విద్యార్థినులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రసూల్ బీ,జిల్లా యువజన,క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్,విద్యార్థినులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం సన్నాహాగా సమావేశం

### జిల్లా అదనపు కలెక్టర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 24: శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం 2026 సందర్భంగా సన్నహాక ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రంజాన్



మాసంలో ముస్లింలు ఉపవాసం మరియు ప్రార్థనలు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించుకోవడానికి అవసరమైన సౌకర్యాలను, పారిశుధ్యం, తాగునీరు, లైటింగ్, భద్రత, మసీదులు మరియు ప్రజా ప్రదేశాలలో సౌకర్యాలు వంటి తగిన మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్షించి తగు సూచనలు జారీ చేసినారు. మత పెద్దలు విద్యుత్ సదుపాయము, స్ట్రీట్ లైట్స్, మంచి నీటి సదుపాయము, మరియు వీధి కుక్కలను నియంత్రిచుట లాంటి సమస్యలను పరిష్కారించాలని అదనపు కలెక్టర్ ను కోరడం జరిగినది. అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను మత పెద్దలు సూచించిన పలు అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు.ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సైబరాబాద్ ఫ్యూచర్ సిటీ డిసిపి, ఆర్డీఓ సరిత, పోలీసు అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత అధికారులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పురాతనమైన చరిత్ర కలిగిన శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం

### శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి హోమం కార్యక్రమంలో పాల్గొన్న చేపంగి ప్రవీణ్ దంపతులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 24:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్ల పడకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పురాతనమైన చరిత్ర కలిగిన శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హోమం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు గుడి ఆలయ అర్చకులతో కలిసి కుటుంబ సమేతంగా హోమం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు వార్డు సభ్యులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున ఈ యొక్క పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

### మహిళా విభాగం నూతన అధ్యక్షురాలిగా డాక్టర్ పామర్తి లీలావతి







విజయవాడ, జనవరి 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మహిళా విభాగ



నూతన అధ్యక్షురాలిగా విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ లీలావతి ఎంపికయ్యారు. శనివారం విజయవాడ విద్యాదరపురంలోని రాష్ట్ర ఉద్యోగుల సంఘ భవనంలో రాష్ట్ర ఉద్యోగుల సంఘ అధ్యక్షులు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా ఉద్యోగుల సంఘ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ పామర్తి లీలావతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన అధ్యక్ష పదవికి ఎటువంటి బేషజాలు లేకుండా నిబద్ధత తో ఉద్యోగుల సమస్యల కోసం నిజాయితీ గా పోరాడుతానని అన్నారు. ఏపీజీఇయే మహిళా శాఖ కు అధ్యక్షత వహించే గురుతరమైన బాధ్యత అప్పగించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సమస్య ల పరిష్కారం కోసం, సాధికారత వైపు అడుగులు వేసే కర్తవ్యాన్ని విజయవంతం గా ముందుకు తీసుకు వెళతానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## జగన్ ది భూ యజ్ఞం కాదు.. రైతుల భూములను స్వాహా యజ్ఞం....

### రీసర్వే పేరుతో పేదల భూములు కొట్టేసేందుకే... తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తోనే జగన్ రెడ్డికి 11 సీట్లకు పరిమితం... టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిన చంద్రన్న ప్రభుత్వం.... రాష్ట్రంలో రైతన్నలు చంద్రన్నకు జై జైలు పలుకుతున్నారు .... టిడిపి రాష్ట్ర అధికారి ప్రతినిధి పాతర్లరమేష్ ....



నేటి శుభోదయ : అమరావతి జనవరి 24, రాష్ట్రం లో రైతులు కంటికి రెప్పలా చూసుకుంటూ, కన్నతల్లిలా కాపాడుకునే భూములను సమగ్ర సర్వే పేరుతో అస్తవ్యస్తం చేసి తాత ముత్తాతల నుంచి ఉన్న హక్కులను కూడా కాలరాసి నిస్సిగ్గుగా, అదో పెద్ద ఘనకార్యంగా జగన్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్ర స్థాయిలో విమర్శించారు అమరావతిలో శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ భూయజ్ఞం పేరుతో రైతుల భూములను స్వాహ్ చేశారని యజ్ఞం అంటే అంటే త్యాగం. కానీ నువ్వు చేసింది స్వాహ్ చేసే యజ్ఞమని ప్రజల ఆస్తులు దిగమింగే యజ్ఞమని ఆయన విమర్శించారు రీసర్వే పేరుతో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వైసీపీ నేతలు చేసిన భూదందాకు, పేదల భూములు కొట్టేసేందుకు తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తోనే జగన్ రెడ్డిని 11 సీట్లకు రాష్ట్ర ప్రజలు పరిమితం చేశారని ఆయన ఎద్దేవా చేశారు రైతులతో మమేకమై జరపాల్సిన రీసర్వేను అస్తవ్యస్తం చేసి ఉన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలు సృష్టించారని. ఈరోజు రాష్ట్రంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలకు ముమ్మాటికీ కారణం జగన్ రెడ్డే అని ఆయన ఆరోపించారు ఇడుపులపాయలో అసైన్డ్ భూముల కుంభకోణం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్లో నీ భూ అక్రమాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదని ఆయన తెలిపారు 2018 నవంబర్ 20న నాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు నువ్వు కూల్చేసిన ప్రజావేదిక సాక్షిగా దేశంలోనే మొట్టమొదటిసారిగా "భూధార్" కార్యక్రమాన్ని ప్రారంభించి ఒక్కో భూమికి ఆధార్ తరహా 11 అంకెల సంఖ్యను అందించి రైతుల భూరికార్డులను సురక్షితంగా అందించే కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. దశాబ్దాలుగా నెలకొన్న భూవివాదాలకు శాశ్వత భూహక్కు, విశిష్ట గుర్తింపు సంఖ్య ఇచ్చే ఈ కార్యక్రమాన్ని అటకెక్కించి "జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష" అనే కార్యక్రమాన్ని చేపట్టి మా క్రెడిట్ కొట్టేసిన క్రిమినల్ నువ్వు కాదా? అని ఆయన ప్రశ్నించారు ఆ కార్యక్రమమైనా సక్రమంగా వెలగబెట్టావా అంటే అదీ లేదని. దాన్ని కూడా అస్తవ్యస్తం చేశావు.శాశ్వత హక్కులు దేవుడెరుగు. ఉన్న హక్కులను దిగ మింగింది నువ్వు కాదా? అని ఆయన ప్రశ్నించారు నువ్వు సీఎంగా ఉన్నప్పుడు నువ్వు పెట్టిన జగనన్న దేశాలతో మీ పార్టీ నేతల భూదానికి మీ సొంత జిల్లా కడప లో ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరానికి చెందిన చేనేత వర్గానికి చెందిన సుబ్బారావు అతని వాళ్వఅ. కూతురు ఆత్మహత్య తీసుకున్న విషయం వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు సర్వే నంబర్ 218 7/2 లో 3.10 ఎకరాలు కడప రేణిగుంట హైవే పక్కన ఉన్న భూమిని కొట్టేసేందుకు ఆ ఫ్యామిలీని రోడ్డున పడేశారని ఆయన విమర్శించారు ఆ కుటుంబము సూసైడ్ లెటర్ లో కూడా స్పష్టంగా చెప్పారు. వారసత్వంగా సక్రమించిన భూమిని వైసీపీ నేతలు రికార్డులు తారుమారు చేసే లాక్కున్నారని అప్పులు తీర్చలేక కుటుంబంతో సహా ఆత్మ చేసుకుంటున్నట్టు చెప్పారని ఆయన తెలిపారు సొంతంగా వచ్చిన భూమ్మీద కూడా హక్కులు లేకుండా చేసిన ఘనత నీది కాదా జగన్ రెడ్డి? అని ఆయన ప్రశ్నించారు. ప్రైవేటు వ్యక్తుల ఆస్తి పత్రాలపై జగన్ బొమ్మ వేసుకోవడం సిగ్గుచేటు అన్నారు వైసిపి హయాంలో జరిగిన జగనన్న భూ సర్వేలో అడ్డగోలుగా తప్పుల తడకగా పాస్ పుస్తకాలు జారీ చేశారని ఆయన విమర్శించారు సర్వే సమస్యలపై స్పందించే రాష్ట్ర స్థాయి అధికారులు లేదని పొలాల్లో ఈ వ్యవసాయ పనులు చేసుకోవాల్సిన రైతులను రోడ్డు ఎక్కించి వారి హక్కుల కోసం ఆందోళన చేయాల్సిన పరిస్థితి సృష్టించింది జగన్ కాదా ?అని ఆయన ప్రశ్నించారు సమాధుల్లో రాళ్లపై చనిపోయిన వారి ఫోటోలు వేసుకున్నట్టు రైతుల పొలాల్లో సొమ్ముతో సర్వే రాళ్లపై జగన్ ఫోటో వేసుకుని అదో ఘనకార్యంగా ప్రచారం చేసుకున్నాడనిఆయన విమర్శించారు నీ క్రిమినల్ క్రెడిట్ నీ క్రెడిట్ ఎవరూచోరీ చేయరుది పిన్నమ్మ తాళిని తెంపిన నీ క్రెడిట్ ఎవరు చోరి చేయగలరు? 16 నెలల జైల్లో చెప్పకూడుతున్న నీ చరిత్ర ఎక్కడా ? అవినీతి మచ్చ ఎరుగని చంద్రబాబు నాయుడు ఎక్కడ? చంద్రబాబు కృషితో గూగుల్ వస్తే అది నా క్రెడిట్ అంటూ సిగ్గు లేకుండా జగన్ చెప్పుకుంటున్నాడని ఆయన విమర్శించారు ఐటీ పరిశ్రమ తెచ్చిన చంద్రబాబు లోకేషన్ ఎక్కడ? నీ చరిత్ర ఎక్కడ? కూటమి ప్రభుత్వం ఒక పరిశ్రమ తీస్తే నా హయాములు తెచ్చాను అని జగన్ అంటున్నాడని ఉద్యోగాలు ఇస్తే నేను ఇచ్చా?? నేని చ్చినవే అంటావు,సంక్షేమం చేస్తే నేను చేశాను అంటావు అని ఆయనవిమర్శించారు జగన్మోహన్ రెడ్డికి సూటి ప్రశ్న నువ్వు అన్ని చేస్తే నీకెందుకు కేవలం 11 సీట్లు వచ్చాయి? అని ఆయన ప్రశ్నించారు, టిడిపి హయాంలో వెబ్ ల్యాండ్, ఈ పాస్ బుక్కు డిజిటల్ ల్యాండ్, రికార్డ్,వెబ్ ల్యాండ్ ప్రారంభమైన విషయం వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు కూటమి ప్రభుత్వం అభివృద్ధిపై స్టిక్కర్లు వేయించుకున్న చరిత్ర నీది అని పాతర్లరమేష్ విమర్శించారు

## సీపీఎంను విమర్శించే స్థాయి టీడీపీ నాయకులకు లేదు: మండల కమిటీ ధ్వజం..

### ప్రజాప్రతినిధులను గౌరవించని ఏకపక్ష విధానం నశించాలని డిమాండ్..

కూనవరం:-జనవరి 24:( నేటి శుభోదయం): సచివాలయం ప్రారంభోత్సవం విషయంలో ప్రోటోకాల్ పాటించని తెలుగుదేశం పార్టీ నాయకులకు, సిపిఎం పార్టీని విమర్శించే అర్హత లేదని ఆ పార్టీ మండల కమిటీ తీవ్రంగా విమర్శించింది. అధికార గర్వంతో స్థానిక ప్రజాప్రతినిధులను అవమానించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పార్టీ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా మండల కమిటీ నాయకులు లేవనెత్తిన ప్రధాన అంశాలు: ప్రోటోకాల్ ఉల్లంఘన:






ప్రభుత్వ కార్యాలయమైన సచివాలయాన్ని ప్రారంభించే సమయంలో స్థానిక సర్పంచ్ అనుమతి తీసుకోకపోవడం, కనీస సమాచారం ఇవ్వకపోవడంపై సీపీఎం అభ్యంతరం వ్యక్తం చేసింది. కేవలం ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం ఇచ్చి సరిపెట్టుకోవడం స్థానిక ప్రజాప్రతినిధులను అవమానించడమేనని పేర్కొంది. పార్టీ జెండాలతో ప్రభుత్వ కార్యక్రమాలా?: ప్రభుత్వ కార్యాలయాలపై టీడీపీ పార్టీ జెండాలు కట్టి ప్రారంభించడం ఏ రకమైన ప్రభుత్వ విధానమని నాయకులు ప్రశ్నించారు. "అధికారంలో ఉన్నాం కదా అని ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు లేకపోయినా పర్వాలేదు అనుకోవడం మీ ఏకపక్ష ధోరణికి నిదర్శనం" అని ధ్వజమెత్తారు. రాజకీయ ద్వంద్వ నీతి: ఎన్నికల ముందు ఎమ్మెల్యే శిరీష దేవిని ఓడించాలని ప్రచారం చేసిన నాయకులే, ఇప్పుడు ఆమె మీద కపట ప్రేమను ప్రదర్శిస్తూ నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.

### సీపీఎం హెచ్చరిక:

పదవి ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై పోరాడే నిజాయితీ గల పార్టీ సీపీఎం. అడ్డదారిలో పదవులు అనుభవించే అలవాటు మాకు లేదు. సీపీఎం పార్టీని విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోము" అని మండల కమిటీ హెచ్చరించింది.

### పాల్గొన్న నాయకులు:

ఈ నిరసన కార్యక్రమంలో మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, మడకం నాగమణి, మండల కమిటీ సభ్యులు కొమరం పెంటయ్య (వైస్ ఎంపీపీ), ఆవుల ఉపేంద్ర, తాల్లూరి శ్రీను, కర్నాటి శ్రీను, బొగ్గా సుబ్బయ్య, పొడియం రామారావు, తెల్లం తమ్మయ్య, బొగ్గా రామారావు, పాయం సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే ప్రజా ప్రతినిధులు ధర్ముల అమ్మాజీ, కారం జయసుధ, సోడే శంకర్, బొగ్గా వెంకమ్మ, మరియు సీనియర్ నాయకులు నాగరాజు, నానుపల్లి వెంకటేశ్వర్లు, ఆవుల మురళి కృష్ణ తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు

## ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చాలి

### జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి కలెక్టర్ తో కలిసి ప్రత్యేక సదరం శిబిరంను ప్రారంభించిన జిల్లా జడ్జి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 24 నేటి శుభోదయ: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పూర్తి స్థాయిలో లబ్ది చేకూరేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలని జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి సూచించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చొరవతో డీఆర్డీఏ,సెర్ప్,విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో శనివారం ప్రత్యేక అవసరాల బాలబాలికల కోసం సదరం శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి జిల్లా జడ్జి లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ,దివ్యాంగులైన తమ పిల్లలకు సదరం సర్టిఫికెట్లు,ఆసరా పెన్షన్లను ఇప్పించాలని పలువురు తనను కలిసి కోరడం జరిగిందన్నారు.దీంతో సంబంధిత అధికారులను సంప్రదించి,జిల్లా కలెక్టర్ తోడ్పాటుతో ఈ ప్రత్యేక సదరం శిబిరాన్ని ఏర్పాటు చేయించామని తెలిపారు.దివ్యాంగులైన పిల్లలు వారికి ఏం కావాలి అన్నది అడగలేని పరిస్థితిలో ఉంటారని,వారి అవసరాలను సంబంధిత అధికారులే గుర్తించి సహకారం అందించాలని సూచించారు.ప్రత్యేక అవసరాలు కలిగిన వారి కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా వారు పూర్తి స్థాయిలో లబ్ది పొందేలా చొర చూపాల్సిన గురుతర బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.భవిత కేంద్రాలలో కనీస సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.దివ్యాంగులకు ప్రతి వారం సదరం శిబిరం నిర్వహిస్తూ సర్టిఫికెట్లు జారీ చేస్తారని,అర్హులైన వారికి పెన్షన్ అందిస్తారని,ఈ విషయాన్ని తోటి వారికి తెలియజేయాలని దివ్యాంగుల తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ పథకాలు వర్తింపజేయకపోతే,సరైన విధంగా సేవలు అందించకపోతే జిల్లా అధికారులకు తెలుపాలని,సరైన స్పందన రాకపోతే జిల్లా న్యాయసేవా సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ..ఈ శిబిరాలలో సదరం సర్టిఫికెట్లు ఇప్పించిన అనంతరం,అర్హులైన వారికి త్వరితగతిన ఆసరా పెన్షన్లు మంజూరయ్యేలా జిల్లా యంత్రాంగం తరపున చొరవ చూపుతామని అన్నారు.ఈ మేరకు అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని దివ్యాంగులైన పిల్లల తల్లిదండ్రులకు సూచించారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రభుత్వం తగిన సదుపాయాలతో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కేంద్రాలలో సాధారణ పిల్లలతో ప్రత్యేక అవసరాలు కలిగిన బాలలు మమేకమై వైకల్యం బారి నుండి క్రమక్రమంగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.భవిత కేంద్రాలలో పిల్లలకు పూర్తి స్థాయిలో సదుపాయాలు అందుబాటులో ఉంచుతూ,వారికి అవసరమైన స్పీచ్ థెరపి,ఫిజియోథెరపి వంటివి అందించాలని రిసోర్స్ పర్సన్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్,జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్,జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్,ప్రభుత్వ వైద్య కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతం అయిన ఐఏఎల్ న్యాయవాదుల తరగతులు




ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: ఐఏఎల్ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ) ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పట్టణం లో వేదిక పంక్షన్ హాల్ లో ఐఏఎల్ ఖమ్మం జిల్లా, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదుల శిక్షణా తరగతులు ముఖ్య అతిధిగా నందిపల్లి ఆనంద్ రావు హాజరైనారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ లో పోటీ చేస్తున్న దుస్సా జనార్ధన్ , పోట్ల మాదవరావు, షేక్. లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, జి. వి. లక్ష్మి నారాయణ, పి. పట్టాభి, శరత్ బాబు, ఎస్. పి. బాబు, ముమ్మడి సతీష్, రామాంజ నేయులు, ఆర్. నారాయణ స్వామి, మందా రెడ్డయ్య, మల్లికార్జున రావు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి. నిరంతర సహకారం



పులిచెర్ల, జనవరి 24,(నేటి శుభోదయ) :ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అభ్యసనకు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తానని దాత కేశవులు నాయుడు అన్నారు చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కావేటిగారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా సాయంకాలం సమయంలో స్నాక్స్ అందించడానికి దాత కేశవులు నాయుడు రూ10. వేలు వితరణ చేశారని హెచ?ం లోకనాథరెడ్డి తెలిపారు. దాత కేశవులు నాయుడును హెచ?ం లోకనాథరెడ్డి ఉపాధ్యాయులు. విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈనెల 30వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ తో పాటు మరికొంతమంది కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు పోటీ చేస్తున్నారని వారి అందరికీ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు సహకరించి ఓటు వేయాల్సిందిగా జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ లీగల్ సెల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ న్యాయవాదులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందని , భవిష్యత్తులో సామాజిక న్యాయం పాటిస్తూ నియామక ప్రక్రియలు ఉంటాయని అన్నారు. ఫిబ్రవరి నెలలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో న్యాయవాదుల ముఖాముఖి ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు




మంత్రులతో సమన్వయం చేసుకొని న్యాయవాద సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం బార్ కౌన్సిల్లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంబంధించిన వాల్ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటు వేసే విధానాన్ని న్యాయవాదులకు వివరించారు. సామాజిక న్యాయం పాటిస్తూ పి పి నియామకాలు చేపట్టాలని పలువురు న్యాయవాదులు జిల్లా అధ్యక్షుడు దృష్టికి తీసుకువెళ్లారు దానికి అతను సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నియామకాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ సూర్యదేవర బాలకృష్ణ, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్దన్, జాయింట్ కన్వీనర్ ఆవుల అనురాధ, సీనియర్ న్యాయవాది బత్తుల బసవన్నయ్య, ఆర్.ఎల్. ఎన్ శాస్త్రి, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, మాజీ లీగల్ సెల్ అధ్యక్షులు నరేంద్ర స్వరూప్, మాజీ సెక్రటరీ బసవయ్య, నాదెండ్ల వెంకటలక్ష్మి, మద్దెల వెంకటేశ్వర్లు, డోన్వన్ వెంకీయ, నూతలపాటి అప్పారావు, పంబ నాగేశ్వరరావు, యాకూబ్ డోన్వన్ దుర్గ, గుడిసెఅనిల్, అద్దంకి మధు , గజ్జి నరసింహ యాదవ్, ఎరుపుల ప్రవీణ్ భారీ సంఖ్యలో జూనియర్ సీనియర్, మహిళా న్యాయవాదు పాల్గొన్నారు.

# ఎన్ని కోట్లయినా తెస్తాం.. షాద్ నగర్ ను అభివృద్ధి చేస్తాం

## షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

### రెండేళ్లలో 1350 కోట్ల నిధులు ఆషామాషీ కాదు

### ఆరు లైన్లతో పరిగి రోడ్డు విస్తరణ

### బ్రహ్మాండంగా షాద్ నగర్ చౌరస్తా సర్కిల్ ఏర్పాటు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 24: షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధికి ఎన్ని కోట్ల నిధులైనా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మున్సిపాలిటీని అందరి సహకారంతో ఆదర్శవంతంగా తీర్చి దిద్దుకుంటామని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధికి నిదర్శనంగా ఒక్క పిలుపు మేరకు గ్రామాల నుండి వేల సంఖ్యలో కార్యకర్తలు నాయకులు వచ్చారన్నారు. షాద్ నగర్ పట్టణంలో కనీవిని ఎరుగని రీతిలో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ బ్రహ్మాండంగా జరిగిందన్నారు. రెండు సంవత్సరాల వ్యవధిలో 1350 కోట్ల నిధులు వచ్చాయంటే మామూలు విషయం కాదు అన్నారు. ఏడాదిలోపు అనుకున్న లక్ష్యాన్ని సాధించి షాద్నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తూనే గ్రామాలతో పాటు పట్టణాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సాధించింది అన్నారు. గత పది ఏళ్ల పాలనలో జరిగిన తప్పిదాలు ఇప్పుడు ఉండబోవన్నారు. అభివృద్ధిలో నాణ్యతతో కూడిన పనులు, అవినీతి రహిత పాలన దిశగా ముందుకు పోతున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో 250 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ కళాశాల, అదేవిధంగా స్టేడియం ల ఏర్పాటు, పట్టణ ముఖ్య కూడలి నుండి ఆరు కోట్ల రూపాయలతో పరిగి రోడ్డు ఆరు లైన్ల విస్తరణ పనులు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిరోజు ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని , అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధికి ఎలాంటి లోటు ఉండదని అన్నారు. స్థానిక మున్సిపల్ ఎన్నికల్లోను ప్రజలు అభివృద్ధిని కోరుకోవాలని, కాంగ్రెస్ పార్టీని దీవించి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటో గెలిపించాలని కోరారు. మున్సిపాలిటీ ఎన్నికలు ముగిసిన వెంటనే పట్టణ ముఖ్య కూడలి విస్తరణ పనులు ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా తెలిపారు..


# నోడల్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 24 నేటి శుభోదయ: రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి బాధ్యతతో సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.శనివారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై కలెక్టరేట్ లోని వీ.సీ హాల్ లో నోడల్ అధికారులతో కలెక్టర్ శనివారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ముందస్తుగానే సిద్ధమై ఉండాలని,అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పక్కాగా పాటించాలని,ఏ దశలోనూ అలసత్వానికి తావివ్వకూడదని అన్నారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ,నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,తప్పిదాలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,ప్రశాంతంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతతో పని చేయాలని,శాఖల మధ్య సమన్వయం ఉండేలా చొరవ చూపాలని అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియా,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,నోడల్ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలో చేరిన యువ నాయకుడు సామల సాయినాథ్



మంథని, జనవరి -24, నేటి శుభోదయ: మంథని పట్టణంలోని తొమ్మిదవ వార్డుకు చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ యువ నాయకుడు సామల సాయినాథ్ శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో మంథనిలోని బిజెపి కార్యాలయంలో సాయినాథ్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని సూచించారు. సాయినాథ్ మాట్లాడుతూ పార్టీకి లోబడి క్రమశిక్షణతో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్ కుమార్, శ్రీనివాస్,ప్రణవ్ తదితరులు ఉన్నారు.

# మంచికి మనిషికి ఓటెయ్యండి.. ధర్మాన్ని గెలిపించండి

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

### మున్సిపల్ ఎన్నికల్లో మంచివారికి టికెట్

### టికెట్ రాని వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం

### అభ్యర్థి ఎంపిక నిష్పక్షపాతంగానే జరుపుతాం

### అవినీతికి దూరం.. అభివృద్ధే నా ధ్యేయం

### నాకు ప్రజలే బాసులు - వాళ్లు చెప్పేదే వేదం

### గత పాలకుల మాదిరి అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు చేయలేదు

### కమిషన్ల కక్కుర్తి ఇండ్ల కూల్చివేతలు లేవు

### మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కంకణం

### షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిల వ్యాఖ్యలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 24: షాద్ నగర్ నియోజకవర్గంలో గత రెండేళ్ల నా పాలనలో ప్రజలను ఎంతో ఇష్టంగా చూసుకున్నాను.. అవినీతి అక్రమాలకు పాల్పడలేదు. ఎవరి వద్ద డబ్బులు వసూళ్లు చేయలేదు.. మున్సిపాలిటీ అడ్డం పెట్టుకొని సామాన్యుల ఇండ్లు కూల్చలేదు. శత్రువు కైనా సరే సహాయం చేశాను. ఇది కాంగ్రెస్ పద్ధతి.. ఈనాడు పద్ధతి తప్పిన పనులు చేయలేదు గత పాలకుల మాదిరిగా ఎవరిని దోచుకోలేదు.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మంచికి ఓటెయ్యండి ధర్మాన్ని గెలిపించండి అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పట్టణ ప్రజలను కోరారు. శనివారం షాద్ నగర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో పురవీధుల గుండా తిరుగుతూ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ తనకు సహకరించిన వారికి అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. ర్యాలీ అనంతరం ఆయన ఈడెన్ ప్లాజాలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత పదివేల పాలనకు తన రెండేళ్ల పాలనకు వ్యత్యాసం ఏమిటో ప్రజలే గ్రహిస్తున్నారని అన్నారు. అందరి కొట్లాటనే తన కొట్లాట అని ఎవరిపై రాజకీయ విద్వేషాలు లేవని సంక్షేమం అభివృద్ధి చేయాలని కసి పట్టుదల ప్రజలను చూసి తనలో వచ్చిందని అన్నారు. రెండేళ్లలో 1350 కోట్ల రూపాయలను అభివృద్ధి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. అభివృద్ధికి తాను కంకణ బద్ధుడై ఉన్నానని అన్నారు. గత పాలనలో ఓల్డ్ హైవే రోడ్డుపై వరినట్లు వేసిన ఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈరోజు నియోజకవర్గంలో రోడ్లు ఎలా ఉన్నాయో ప్రజలే చెబుతారని అన్నారు. మొదటి విడతగా మున్సిపాలిటీలో 88 కోట్లు, రెండవ దఫా 18 కోట్లు, మూడవ దశ దాదాపు 25 కోట్ల వరకు నిధులు తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. మరో 80 కోట్ల వరకు వీలైతే నిధులు సాధిస్తానని అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.

## నిరంతరం ప్రజలలో ఉన్న వారికి టికెట్లు..

పట్టణంలో నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేసిన వారికి ప్రజల్లో గుర్తింపు బాగా ఉన్నవారికి కాంగ్రెస్ పార్టీ సెలక్షన్ కమిటీ ఎంపిక చేస్తుందని అన్నారు. టికెట్ల ఎంపికలో తన ప్రమేయం ఏమీ ఉండబోదని అన్నారు. అన్ని వార్డుల్లో కమిటీలు వేశామని అదేవిధంగా ప్రత్యేక సర్వేలు కూడా జరుగుతున్నాయని వాటి ఆధారంగానే ప్రజలు గుర్తించిన నాయకుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందని అన్నారు. టికెట్ రానివారు ఎలాంటి బాధపడాల్సిన అవసరం లేదని వారికి పార్టీ పదవులు లేదా ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు త్వరలోనే వరిస్తాయని వాటికి ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. సెలక్షన్ కమిటీ చేసిన సిఫార్సు మేరకు టికెట్లు వరిస్తాయని ఎవరి జోక్యం ప్రమేయం ఉండబోదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, తాండ్ర కాశీనాథ్ రెడ్డి, అగ్గనూరు విశ్వం విశాల మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కృష్ణారెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సర్వర్ పాషా దామోదర్ రెడ్డి గంగ్రతి బాలరాజ్ గౌడ్ జంగా నరసింహ యాదవ్ అంగనూరు బస్వం రఘునాయక్ పురుషోత్తం రెడ్డి చంద్రశేఖర్ నలమాని శ్రీధర్ మనీష్ జితేందర్ రెడ్డి అందెమోహన్ దిలీప్ నాగరాజు శ్రావణి వర్మ అసద్ ముఫ్తార్ అలీ, ముబారక్ అలీ ఖాన్, సయ్యద్ ఖదీర్, జంగారి రవి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ, రాయకల్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే బాలికా సాధికారిక సాధ్యం

## బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారత రాణి




ఖమ్మం, అక్షిత మీడియా ::: బాలికలందరూ చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ భారత రాణి ఆకాంక్షించారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా స్థానిక గొల్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో బాలిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ బాలిక సాధికారిక సాధించాలంటే అది కేవలం విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. ఈరోజు ప్రతి బాలికకు సమాన హక్కులు నాణ్యమైన విద్య భద్రమైన భవిష్యత్తు లభించాలి అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ సమాజంలో మార్పు రావాలంటే ముందు




మారాల్సింది మన ఆలోచనలు బాలికలు చదవలేరు ముందుకు రాలేరు అనే భావనను మనం మార్చడానికి నిరంతరం ప్రయత్నించాలి అని హితవు పలికారు. చదువు బాలికలకు బలాన్ని ఇస్తుంది ధైర్యం నేర్పుతుంది వారి కలలకు రెక్కలు తొడుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ చదివి వారికి నచ్చిన రంగంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు సెల్ఫోన్ వినియోగాన్ని తగ్గించి పుస్తకాన్ని చదువుకోవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. పుస్తకము చదువు మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయని మనల్ని చీకటి నుంచి వెలుగు వైపు నడిపిస్తాయని అన్నారు. పాఠశాల స్థాయిలో పుస్తకాలు మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగం అని అవిజ్ఞానాన్ని వివేకాన్ని అనుభవాన్ని అందిస్తాయని మన ఆలోచనలను పరిమితిగా మారుస్తాయని మన మనసుని విశాలం చేసి అత్యున్నత శిఖరాలను అందుకునేలా చేస్తాయని తెలిపారు. సెల్ ఫోన్ వలన బాలికలు అంతర్జాలంలో అనేక రకాల వేధింపులకు గురవుతున్నారని కావున సాధ్యమైనంతవరకు చరవానికి దూరంగా ఉండాలని హితవు పలికారు. బాలిక సాధికారత కోసం కృషిచేసిన సావిత్రిబాయి పూలే సరోజిని నాయుడు దుర్గాబాయి దేశ్ముఖ సింధు తాయి లాంటి వారి యొక్క జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని బాలిక సాధికారతకు కృషి చేయాలని స్ఫూర్తి నింపేయల వివరించారు. బాల్య వివాహాలను మన జరిగే అనర్థాలను వివరించి 2030 లోపు బాలివివాహాలు లేని భారతదేశ నికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు . బాలల సమస్యల పరిష్కారానికై చైల్డ్ లైన్ 1098 కు ఫోన్ చేసి తెలపాలని కోరారు అనంతరం బాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్, టీమ్ మెంబర్ రవిచంద్ర ,విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయ సంకేతం.. జెండాపై కపిరాజు..!

### ఆంజనేయుడి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

### చౌడమ్మ గుట్ట వద్ద కాంగ్రెస్ ప్రత్యేక పూజలు

### షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

### షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ జన ప్రభంజనం

### వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

### జానపద గీతాలు డప్పుల మోతతో అదరగొట్టిన ర్యాలీ

### ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిల కలయికలు మరో యుద్ధానికి సన్నద్ధం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 24 : మహాభారత యుద్ధంలో అర్జునుడి రథంపై ఉండే హనుమంతుడి చిహ్నాన్నే "జెండాపై కపిరాజు" అంటారు. కపిరాజు (హనుమంతుడు) విజయం, రక్షణ, మరియు అత్యున్నత శక్తికి ప్రతీక. కురుక్షేత్ర యుద్ధంలో శ్రీకృష్ణుడి సూచన మేరకు, భీముడి అభ్యర్థనపై హనుమంతుడు ఆ రథంపై కొలువై అర్జునుడికి అండగా నిలిచి రథాన్ని రక్షించాడు. అంతటి సాహసశీలి ఆంజనేయుడి ఆశీస్సులు పొందేందుకు కాంగ్రెస్ పార్టీ చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయంలో మున్సిపల్ ఎన్నికలకు ముందు ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఈనెల 27న మున్సిపల్ పోరుకు నోటిఫికేషన్ వెలువబడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ యుద్ధానికి సిద్ధమయింది. ఇందులో భాగంగా ఇటీవల ఆయా వార్డుల్లో రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ దీపాలు తదితర అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్ పోరుకు ముందు విజయ సంకేతాన్ని ప్రదర్శించారు. ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ఆ దైవాన్ని నమ్ముకొని ముందడుగు వేశారు. ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో మీడియా ఆశీస్సులు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.

## కాంగ్రెస్ జన ప్రభంజనం..

కాంగ్రెస్ పార్టీ జన ప్రభంజనం పేరుతో శనివారం చౌడమ్మ గుట్ట నుండి భారీ ర్యాలీని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితర పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాదయాత్రగా బయలుదేరి పట్టణంలో చౌరస్తా మీదుగా మెయిన్ రోడ్డు పటేల్ రోడ్డు ఇంకా అనేక ముఖ్యమైన ప్రాంతాల్లో ర్యాలీగా బయలుదేరారు. జానపద కళాకారుల డప్పుమోతలు నృత్యాలతో అలరించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి తాండ్ర కాశీనాథ్ రెడ్డి, శివశంకర్ గౌడ్ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, శ్రావణి, మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ చెంది తిరుపతిరెడ్డి, రఘు నాయక్, జంగారీ రవి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివారెడ్డి, రవీందర్ రెడ్డి, గోటిక గోపాల్ రెడ్డి, జమ్రుద్ ఖాన్, అప్పి, చందు రాథోడ్, పట్టణానికి చెందిన 28 వార్డులకు సంబంధించిన ఆశావాహులు అదేవిధంగా నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల శ్రేణులు, మహిళ నాయకురాళ్లు పెద్ద ఎత్తున ర్యాలీకి హాజరయ్యారు.

## పలకరిస్తూ ముందుకు సాగుతూ..

ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఇరువురు రోడ్డుకు ఇరువైపులా ప్రజలకు అభివాదం చేస్తూ వ్యాపారస్తులను చేతిలో చేయి వేసి నమస్కరిస్తూ ముందుకు సాగారు. ప్రతిచోట తన జన ప్రపంచాన్ని పరిచయం చేస్తూ జనాలకు కనువిందు చేశారు..

# నేడు మహేశ్వరం పట్టణంలో నిరసన కార్యక్రమం కేఎల్ఆర్

## వీబీ జీరామ్ జీ వద్దు - గాంధీజీ పేరే ముద్దు: లక్ష్మారెడ్డి

## స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని కాంగ్రెస్ కొనసాగిస్తుంది



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం పట్టణంలో ఉపాధి హామీ పేరు మార్పుపై ఆందోళనలు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు, కేంద్ర నిధుల కోతపై తెలంగాణ కాంగ్రెస్ మండిపడుతుంది. జాతీయోధ్యమంలో దేశ ప్రజలను అహింస మార్గంలో నడిపించిన మహానీయుడు బాపూజీ అన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియకుండా బీజేపీ, ప్రధాని మోడీ కుట్రలు చేస్తున్నారని కెఎల్ఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 25వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసనలు, ఆందోళనలు కొనసాగిస్తామని లక్ష్మారెడ్డి చెప్పారు. రేపు మహేశ్వరం పట్టణంలో జరిగే నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, ఉపాధి హామీ కూలీలు, అన్నదాతలు పాల్గొని ఎన్డీఏ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కిచ్చెన్నగారు పిలుపునిచ్చారు. పేదల పొట్టకొడుతున్న బీజేపీ నాయకులను గ్రామాల్లో నిలదీయాలి.

# 14 సీసీ రోడ్లు.. రూ.3కోట్లు

## ఆరో వార్డులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 24: షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో గల 6వ వార్డులో దాదాపు 3 కోట్ల రూపాయలతో 14 సీసీ రోడ్లకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపనలు చేశారు. వార్డులో పలువు ప్రజలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా కలుసుకుని వాళ్లతో ముచ్చటించారు. అభివృద్ధి పథంలో మున్సిపాలిటీ నడుస్తుందని ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఆశీర్వాదాలు కావాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. ఎంత అభివృద్ధి అయినా చేసేందుకు తన సిద్ధంగా ఉన్నానని నిధులు కూడా సమకూర్చుతానని దాదాపు మూడు కోట్లతో 14 సీసీఓ రోడ్లు నిర్మాణం చేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డుకు సంబంధించిన నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజోపయోగ పనులకు అనువైన స్థలాలను గుర్తించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 24 నేటి శుభోదయ: ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనుల నిర్మాణాల కోసం అనువైన భూముల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు,కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయాలు,ఆరోగ్య ఉప కేంద్రాలు,నర్సింగ్ స్కూళ్లు,కాలేజీలు,అంగన్వాడి కేంద్రాలు,గ్రంథాలయాలు



తదితర వాటికి సొంత భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వ అనుమతి లభించినందున,అనువైన స్థలాలను తక్షణమే గుర్తించాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటికే స్థల నిర్ధారణ పూర్తయిన చోట వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు స్థల సమస్య కారణంగా ల్యాప్స్ కాకూడదని అన్నారు.ఆయా భవనాల నిర్మాణాల కోసం కేటాయించిన స్థలాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు.ఒకవేళ ఎక్కడైనా ఈ స్థలాలు కబ్జాకు గురైతే అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని హెచ్చరించారు.కాగా,నిజామాబాద్ నగరం,బోధన్ వంటి పట్టణాలలో అభివృద్ధి పనులకు తగిన స్థలాలు అందుబాటులో లేకపోతే సమీప మండలాల్లో అనువైన భూములను గుర్తించాలని అన్నారు.ప్రజోపయోగ పనులకు స్థల సేకరణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని,మంజూరీలు లభించిన అన్ని భవనాల నిర్మాణాల కోసం తగిన స్థలాన్ని గుర్తిస్తూ కేటాయింపులు చేయాలని తహసిల్దార్లకు స్పష్టం చేశారు.భూముల గుర్తింపు విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియా,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,డీఆర్డీఓ సాయాగౌడ్,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,అన్ని శాఖల జిల్లా అధికారులు,ఇంజినీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదవాలి - సర్పంచ్ శ్రీవాణి హనుమంత్

## మెతుకు లక్ష్మణ్,మంద రవి ఆధ్వర్యంలో డ్రెస్ మెటీరియల్ అందజేత




గజ్వేల్ నియోజకవర్గం 24 జనవరి : నేటి శుభోదయ: విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు



చేరుకోవాలని సర్పంచ్ శ్రీవాణి హనుమంత్ అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో మెతుకు లక్ష్మణ్, మంద రవి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్,బూట్లు, డ్రెస్ మెటీరియల్,బుక్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ శ్రీవాణి హనుమంత్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెదలాలని, ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటూ విద్యార్థులకు చేయుతగా డ్రెస్ మెటీరియల్ అందజేసిన లక్ష్మణ్, రవిని అభినందించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రఫియా,గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి,రామాగౌడ్,రాజు,ప్రసాద్, గౌలికర్ రాజు, వెంకటేష్ యాదవ్,రవి,నర్సింలు, రాఖీ, బుడిగే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, బాపట్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ఈగల్ చీఫ్, ఐజిపి అకే.రవికృష్ణ ఐపీఎస్ మరియు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల ఎస్పీ ఉమా మహేశ్వర్ , ఈగల్ ఎస్పీ మహేశ్వర రాజు , బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ గోగినేని రామాంజనేయులు హాజరయినారు




బాపట్ల నేటి శుభోదయ జనవరి 24 : ఈ సందర్భముగా బాపట్ల టౌన్ అంబేద్కర్ సెంటర్ నుండి 1000 మంది విద్యార్థులతో వాకధాన్ నిర్వహించగా బాపట్ల ఎస్పీ ఉమా మహేశ్వర్ జండా ఊపి ప్రారంభించగా ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నందు ముగించడం జరిగింది.తదుపరి ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఐజి శ్రీ అకే.రవికృష్ణ ఐపిఎస్ మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి డ్రగ్స్ ను ముట్టుకోరు అనే కీ క్యాంపెయిన్ రాష్ట్రం అంతట ఈగల్ వ్యవస్థ చేపడుతుందని తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గతం లో డ్రగ్స్ కేసులో పట్టుబడి శిక్ష అనుభవిస్తున్న విద్యార్థుల గురించి వివరిస్తూ విజయవాడలో జరిగిన ఒక కేసులో బీటెక్ చదువుతున్న ఒక అబ్బాయి, అమ్మాయి సింథటిక్ డ్రగ్స్?తో పట్టుబడ్డారు. అప్పుడు ఆ అబ్బాయి ఒక ప్రశ్న అడిగాడు -- "మేము మా సొంత డబ్బులతో ఒక




గ్రాము డ్రగ్ కొనుక్కున్నాం. అందులో తప్పేంటి?" అని. అప్పుడే వారికి అర్థమయ్యేలా చెప్పాం -- ఒక గ్రాము డ్రగ్ కోసం ఇచ్చే డబ్బుతో పాకిస్తాన్ లాంటి దేశాల్లో ఉగ్రవాదానికి ఆయుధాలు కొనుగోలు చేయబడుతున్నాయి. ఒక ఏకే--47 బుల్లెట్ విలువ సుమారు 200 రూపాయలు. అంటే ఒక గ్రాము డ్రగ్ డబ్బుతో ఎన్నో బుల్లెట్లు వస్తాయి. మీరు డ్రగ్స్ వాడటం అంటే కేవలం మీ ఆరోగ్యాన్ని కాదు -- దేశ భద్రతను కూడా ప్రమాదంలోకి నెట్టడమే అని తెలపడం జరిగింది. పాకిస్తాన్ లాంటి దేశాలు భారత్ లోని యువతి యువకులను లక్ష్యంగా పెట్టుకొని వివిధ మార్గాల ద్వారా హెరాయిన్, మెర్త్ వంటి డ్రగ్స్ ను భారత్ లోకి సరఫరా చేస్తూ సంపాదించిన డబ్బుతో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్ లోని యువతను బలహీన పరిచే దిశగా చేసి దేశాన్ని బలహీనపరిచి ఉగ్ర కుట్రలకు తెరలేపుతున్నారు. కనుక యువత అప్రమత్తంగా ఉండి అట్టి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి దేశ భద్రతకు ముప్పు వాటిల్లకుండా డ్రగ్స్ పై సమాచారం ఉన్నచో ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఇటీవల దేశంలో జరిగిన ఉగ్రదాడుల గురించి మీ అందరికీ తెలుసు. దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి కూడా డ్రగ్స్?ను ముట్టుకోడు. డ్రగ్స్ అనేది కేవలం సామాజిక నేరం కాదు -- ఇది జాతీయ భద్రత సమస్య. ఇంకొక సంఘటన: ఒక యూనివర్సిటీ విద్యార్థి సింథటిక్ డ్రగ్స్?తో పట్టుబడ్డాడు. అతను చెప్పిన మాటలు మనందరినీ ఆలోచింపజేస్తాయి. "అమ్మ ఎన్నిసార్లు చెప్పినా వినలేదు, ఫ్రెండ్స్ ఫోన్ నెంబర్ లు బ్లాక్ చెయ్యమంటే చెయ్యలేదు, అమ్మ మాట వినలేదు. ఈ రోజు జైలు శిక్ష అనుభవిస్తున్నాను" అన్నాడు. ఒక వారం రోజుల్లో ఉద్యోగం రావాల్సిన అబ్బాయి -- తన బంగారు భవిష్యత్తును తానే నాశనం చేసుకున్నానని వాపోయాడు. ప్రతి తల్లి తండ్రి ఒకటే కోరుకుంటారు -- పిల్లలు చదువుకోవాలి, మంచి స్థాయికి రావాలి. ఆ ఆకాంక్షలను ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోవద్దు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆపరేషన్ చైతన్యం, సేఫ్ క్యాంపస్ వంటి కార్యక్రమాల ద్వారా గంజాయి, డ్రగ్స్?ను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటోంది. చెక్?పోస్టులు, సర్వేలు, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మీ ప్రాంతంలో ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి కనిపిస్తే ?? వెంటనే 1972 నంబర్?కు సమాచారం ఇవ్వండి. మీ ఒక్క ఫోన్ కాల్ -- ఎన్నో జీవితాలను కాపాడుతుందని పేర్కొన్నారు. బాపట్ల ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, వారు సైంటిస్టులు, డాక్టర్లు, న్యాయమూర్తులు, లాయర్లు, ఐపీఎస్ అధికారులు, వ్యాపారవేత్తలుగా ఎదగాలని ప్రతి తల్లిదండ్రులు, గురువులు ఆకాంక్షిస్తారని తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే బాధ్యత యువతదేనని స్పష్టం చేశారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజం మాత్రమే కాకుండా జాతీయ భద్రత, సంస్కృతి మరియు సంప్రదాయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ వల్ల స్నేహితుల మధ్య తేడా తెలియకపోవడం, వ్యక్తిగతంగా మరియు కుటుంబపరంగా నష్టాలు, రోడ్డు ప్రమాదాలు, నేరాలకు దారితీసే పరిస్థితులు ఏర్పడతాయని వివరించారు. "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని యువత హృదయాల్లోకి తీసుకెళ్లిన గౌరవ ఐటి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గారి ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని డ్రగ్స్ వినియోగిస్తున్న వారిపై సమాచారం ఉంటే గోప్యంగా పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ తయారీ, సరఫరా, విక్రయం వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ ఉమా మహేశ్వర్ ఐపిఎస్ మాట్లాడుతూ, డ్రగ్స్ మరియు గంజాయి నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ఈగల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రవేశపెట్టిందని తెలిపారు. యువతి యువకులు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈ రోజు బాపట్ల జిల్లాలో ఆస్టర్ రమేష్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతను డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 2000కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాలు, వివిధ ప్రజా ప్రదేశాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గంజాయి సేవించిన, నిల్వ చేసిన, రవాణా చేసిన లేదా గంజాయితో ఏ




రూపంలోనైనా సంబంధం ఉన్న వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. గంజాయి నిర్మూలననే లక్ష్యంగా తీసుకుని పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతోందని, ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని ఆయన అన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఎస్పీ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చివరిగా ఈగల్ ఎస్పీ మహేశ్వర రాజు ఐపిఎస్ విద్యార్థులతో డ్రగ్స్ వద్దు బ్రో ప్రతిజ్ఞ విద్యార్థులచే చేయించారు. ఈ కార్యక్రమము లో బాపట్ల ఏఎస్పీ గోగినేని రామాంజనేయులు , టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ , జనసేన కన్వీనర్ శివ నారాయణ , రమేష్ హాస్పిటల్ తరుపు హెచ్ ఆర్ భారత్, ఫౌండర్ సమంత, కోఆర్డినేటర్ నరేష్ మరియు ఈగల్ సభ్యులు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) డైరీ ని ఆవిష్కరించిన కలెక్టర్

## యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులకు అభినందనలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 డైరీలను ఖమ్మం జిల్లా కలెక్టర్ దురుశెట్టి అనుదీప్ శనివారం ఖమ్మం లోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. డైరీ ఆవిష్కరణ సందర్భంగా నాయకులకు, జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల



భూపాల్, కార్యదర్శి మహేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, జిల్లా నాయకులు మాధవరావు యెగినాటి , ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నీ ఇంటి స్థలం కోసమే నా పోరాటం

## టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి

## ఇండ్ల జాగాల ఉద్యమం లో సంఘాలన్నీ కలిసి రావాలి

## గణతంత్ర వేడుక దినోత్సవ సన్నాహక సమావేశంలో

## ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల ఇంటి జాగా సాధించే వరకు తమ ఉద్యమం ఆగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్?లో టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సన్నాహ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని అన్నారు. అవసరమైతే ఉద్యమాన్ని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జర్నలిస్టుల ఇంటి జాగాల విషయంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల కుటుంబాలకు భద్రత, గౌరవం కల్పించే వరకు టిడబ్ల్యూజేఎఫ్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అదనపు సభ్యుల నియామకం చేపట్టారు. అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, జనవరి 26 ఉదయం 7:45 గంటలకు ప్రెస్ క్లబ్?లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా కోశాధికారి శ్రీధర్?తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మరియు విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ గారి పుట్టినరోజు సందర్భంగా బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రావిపూడి నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 24: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారి ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రావిపూడి నాగమల్లేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ఈరోజు బాపట్ల మండలంలోని కంకటపాలెం గ్రామంలో ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో ప్రజలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం నిరంతరం శ్రమిస్తున్న యువకుడు నాయకుడు, నారా లోకేష్ అని కొని ఆడారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ నక్కల విరగవయ్య, సర్పంచ్ వందనం,మాజీ నీటిసంఘం అధ్యక్షుడు జంగిలి వెంకటేశ్వర్లు,తెలుగు యువత నాయకులు గోపి యాదవ్,టీడీపీ సీనియర్ నాయకుడు గోచిపాతల పుల్లయ్య,సీనియర్ నాయకులు నూరుభాషా కాలిషా,సీనియర్ నాయకులు మల్లారపు సత్యనారాయణ,దూకుడు సుబ్బారావు,వంశీ,అన్వేష్,దాసు,నక్కల శివాజీ,అంగిరేకుల ఆదినారాయణ, వేటపాలెం శ్రీను, చల్లంచర్ల శీను,పిట్టు వెంకయ్య, ఎలుక వెంకటేశ్వర్లు,.. తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కూటమి నాయకులు పాల్గొన్నారు..

# యువకుడి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



బాపట్ల నేటి శుభోదయ జనవరి 24: యువకుడి చేతికి గాయం కావడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ మాట్లాడుతూ బాపట్ల పట్టణం బేతనీకాలనీకి చెందిన లంక భాను ప్రకాష్ చేతికి తీవ్ర గాయమై వైద్యం చేయించుకునేందుకు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని బాధితుడికి ఆర్గనైజేషన్ ద్వారా సహకారం అందించాలని స్థానికులు కోరడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో లంక భాను ప్రకాష్ కు శనివారం సహాయం అందించామన్నారు. పేదరికంతో ఉన్న డబ్బులతో తల్లిదండ్రులు భాను ప్రకాష్ ను చదివిస్తున్నారని ఇలాంటి సమయంలో చేతికి తీవ్రస్థాయిలో గాయం కావడం ఆర్థిక భారం కావడం బాధాకరమైన విషయం అన్నారు. బాధితుడుకు తమ వంతు సహకారాన్ని అందించామని, మరికొందరు దాతలు ముందుకు వచ్చి భాను ప్రకాష్ చేతికి అవసరమైన చికిత్సకు ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు,మద్దోబోయిన గోపి,బీమా కోటేశ్వరరావు, బొగ్గవరుపు శివ,కోడిరెక్క రవి,తదితరులు పాల్గొన్నారు.

# సంఘాల ఆర్థిక బలోపేతానికి ఈ నారీమణులు



పులిచెర్ల, జనవరి 24,(నేటి శుభోదయ) : స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ఈ నారీమణులు ముందుండాలని వెలుగు ఏపీఎం. చంద్రమోహన్ అన్నారు.. చిత్తూరు జిల్లా. పులిచెర్ల వెలుగు కార్యాలయంలో శనివారం ఈ నారి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు మన డబ్బులు మన లెక్కలు పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ నారీమణుల విధులు,



సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా చెల్లింపు విధానంపై డి.ఎం.జి. మధుబాబు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిసిలు వెంకటరమణ, తేజవతి, నరసింహులు, సభ్యులు పాల్గొన్నారు.

# నేటి శుభోదయ క్యాలెండర్ ఆవిష్కరించిన

### బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 24: ఈరోజు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీద నేటి శుభోదయ క్యాలెండర్ ని ఆవిష్కరించిన బాపట్ల నేటి శుభోదయ విలేఖరి మొద్దు రవి కిరణ్ . వేగేసిన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరంతరం వార్తలని అందిస్తున్న నేటి శుభోదయ ఎడిటర్ గారికి వారి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. నేటి శుభోదయ క్యాలెండర్ ని ఆవిష్కరించినందుకు నాకెంతో ఆనందకరంగా ఉందని బాపట్ల ఎమ్మెల్యే వేగేషన్ నరేంద్ర వర్మ రాజు తెలిపారు.

# మధిరలో లావణ్య ఎంటర్ ప్రైజెస్ కార్యాలయ ప్రారంభం

### ప్రజలకు ఇన్సూరెన్స్ సేవలు, ఉపాధి అవకాశాలే లక్ష్యం



మధిర, నేటి శుభోదయ ::: మధిర పట్టణంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్స్యూరెన్స్ వారి సౌజన్యంతో పని చేసే లావణ్య ఎంటర్?ప్రైజెస్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యాలయాన్ని ప్రముఖ వ్యాపారవేత్త లావణ్య ఎంటర్ప్రైజెస్ సీఈవో వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ, ప్రజల జీవన భద్రత కోసం సరైన మార్గదర్శకత్వంతో అవసరాలకు తగిన ఇన్సూరెన్స్ పాలసీలను అందించడమే ఈ కార్యాలయ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా మధ్యతరగతి, గ్రామీణ ప్రజలకు జీవిత బీమా, ఆరోగ్య భీమా, సేవింగ్స్ అండ్ ఇన్వెస్ట్?మెంట్ ప్లాన్లు సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. లావణ్య ఎంటర్?ప్రైజెస్ ద్వారా, దేశంలో విశ్వసనీయమైన బీమా సంస్థ అయిన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ యొక్క వివిధ ఇన్సూరెన్స్ పథకాలు ప్రజలకు వివరంగా తెలియజేయబడతాయని నిర్వాహకులు తెలిపారు. ఉపాధి అవకాశాలకు పెద్దపీట ఈ కార్యాలయం ద్వారా కేవలం ఇన్సూరెన్స్ సేవలే కాకుండా, యువత, గృహిణులు, ఉద్యోగులు, రిటైర్డ్ వ్యక్తులు పార్ట్ టైం లేదా ఫుల్ టైం గా పని చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం కూడా కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ, మార్గదర్శకత్వం, కెరీర్ గ్రోత్ అవకాశాలు ఉండటం ఈ కార్యాలయ ప్రత్యేకతగా పేర్కొన్నారు.

### స్థానిక అభివృద్ధికి తోడ్పాటు

మధిర ప్రాంత ప్రజలకు ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక అవగాహన పెరగడం ద్వారా స్థానిక అభివృద్ధికి లావణ్య ఎంటర్?ప్రైజెస్ కీలక పాత్ర పోషిస్తుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సీనియర్ పార్ట్నర్ రామ్ గోపి, రిటైర్డ్ ఆర?స? ప్రకాష్ రావు మీడియా మిత్రులు, స్థానిక ప్రజలు, టాటా ఏఐఏ ప్రతినిధులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సీనియర్ జర్నలిస్టు. కృష్ణమూర్తి ఆకస్మిక మృతి




పులిచెర్ల, జనవరి 24,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సోమలకు చెందిన సీనియర్ జర్నలిస్టు కృష్ణమూర్తి ఆకస్మికంగా మృతి చెందారు. సీనియర్ జర్నలిస్ట్ కృష్ణమూర్తి శనివారం ఉదయం ఆకస్మికంగా అనారోగ్యానికి గురై మృతి చెందారు. అందరితో ఎంతో సౌమ్యంగా ఉండే వారు, జర్నలిస్టు కృష్ణమూర్తి ఆకస్మిక మృతి పట్ల ప్రజా ప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టులు, తీవ్ర దిగ్భ్రాంతికి గురై సంతాపం వ్యక్తం చేశారు.

# పుట్టింటికి ప్రాణదీపం మెట్టినింటికి మణిదీపం



పులిచెర్ల, జనవరి 24,(నేటి శుభోదయ) :బాలికలు పుట్టింటికీ ప్రాణదీపం, మెట్టినింటికి మణిదీపం లాంటివారని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఐసిడిఎస్ సిడిపిఓ వాణిశ్రీ దేవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల ఆరోగ్య సంరక్షణ, యుక్త వయసులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆపద సమయంలో రక్షణ కోసం తీసుకోవలసిన చర్యల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎం లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు పద్మ వేణి, దిల్షాద్, రషీదా, నానిక నాయక్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, అంగన్వాడి కార్యకర్తలు పార్వతి, మొబీనా తాజ్ బేగం, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# దేశ భవిష్యత్తుకు పునాది బాలికలు..

### బాలికల చదువు కోసం వారి అభ్యున్నతి కోసం

### కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది..

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 24 నేటి శుభోదయ: దేశ అభివృద్ధికి పునాది బాలికలని,బాలికల చదువు కోసం వారి అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు.శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో ఉమెన్,చిల్డ్రన్,డిజబుల్డ్,సీనియర్ సిటిజన్ శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలపై దాడులు లేని సమాజాన్ని సాధించుకుందామని,వారికి ఉన్న హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఆడపిల్లలను సంరక్షించుకుందాం వారికి మంచి జీవితాలను ఇద్దామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.బాలికలు అంటే భవిష్యత్ తరాలకు పునాది అని ఆయన అన్నారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో పథకం ద్వారా బాలికల సంరక్షణ,విద్యకు పెద్దపీట వేస్తుందని అలాగే బాలికల భవిష్యత్తు భద్రత కోసం సుకన్య సమృద్ధి యోజన,పోషకాహారం కోసం పీఎం పోషణ్ పథకం,గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్య కోసం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు,పదోతరగతి తర్వాత చదువు కొనసాగించేందుకు జాతీయ బాలికల విద్య ప్రోత్సాహక పథకం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.బాలికలు చదువుకుంటే ఒక కుటుంబమే కాదని ఒక తరానికి మార్గం నిర్దేశకం అవుతారని ఆయన అన్నారు.దయచేసి బాలికల తల్లిదండ్రులు వారి చదువుల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరిని చదివించాలని తల్లిదండ్రులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.అప్పుడే ప్రతి ఒక్కరు అభివృద్ధి పతానా నడుస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ పద్మ లత,డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి,డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ పవన్ కుమార్,సిడిపిఓలు సౌందర్య,పద్మ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ"



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో షూస్ పంపిణీ చేసి తమ ఉదరతను చాటుకున్నారు. మండల పరిధిలోని నిడుదవెల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో బిఆర?స్ గ్రామ కమిటీ అధ్యక్షు హవారి ఉమాపతి అధ్యక్షతన శనివారం విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు.పాఠశాలలో చదువుతున్న 70 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన బడుక బీరయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు బడక శ్రీను, సలేంద్రం సాయినాథ్ జ్ఞాపకార్థంగా తండ్రి అమృత లింగం,పాలాది చంద్రయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు పాలాది తిరుపతయ్యలు చూస్తున్నా షూస్ అందజేశారు. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై చదువులో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.చిన్నారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా విద్యాభివృద్ధికి తోడ్పడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

# ముగ్గురు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన

### ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆన్లైన్లో ట్రేడింగ్,ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించిన రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కర్ణాటక రాష్టశ్ లోని బెంగుళూరు సిటీ లో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన వ్యాపారం వేత్త కు ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్, ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 30 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో సైబర్ నిందుతులు మధు (38. సం) రూప (36 సం) జాయింట్ అక్కౌంట్ కి 7 లక్షల వెళ్లినట్లు తెలిపారు. మరో కేసులో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి పార్ట్ టైమ్ జాబ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 9 లక్షలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులోనిందుతుడు సెంథిల్ కుమార్ (46సం) అక్కౌంట్ కు 25 వేల రూపాయిలు వెళ్లినట్లు పేర్కొన్నారు. ముగ్గురు నిందుతులను బెంగుళూరు లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ, సి హెచ్ ఆర్ వి ఫణిందర్, ఇన్స్పెక్టర్ నరేశ్ , ఎస్సై లు రశీజిత్ కుమార్ , విజయకుమార్ లను,కానిస్టేబుల్స్ భాను మూర్తి ,కిషన్ రావు , కృష్ణ రావు , నాగేంద్రమ్మ,సుప్రియా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని సీపీ అభినందించారు.

# మట్ట మెహర్ బాబా గౌడ్ కు

# హ్యూమన్ రైట్స్ కమిషన్ లో ఎటువంటి హోదా లేదు

### - ప్రాజెక్ట్ అధికారి బి. స్మరణ్ రాజ్

### వ్యక్తిగత పనులు చేయిస్తానని ఎవరికైనా చెప్పినచో మోసపోవద్దు..

### రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్



నేటి శుభోదయం రంపచోడవరం జనవరి 24 : వ్యక్తిగత పనులు చేయిస్తానని ఎవరైనా నమ్మ బలికిన ఏజెన్సీలోని ప్రజలు ఎవరు నమ్మవద్దని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారి చాంబర్ లో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ్ మాట్లాడుతూ మట్ట మెహర్ బాబా అనే వ్యక్తి జాతీయ హ్యూమన్ రైట్స్ అధ్యకుడినని, జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు అని వివిధ కార్యాలయాలలోని అధికారులను, సిబ్బందిని తనకు తాను పరిచయం చేసుకుంటూ నమ్మ బలికిన మట్ట మెహర్ బాబా ను ఎవరు నమ్మవద్దని ఆయన తెలిపారు మట్ట మెహర్ బాబా గౌడ్ జాతీయ హ్యూమన్ రైట్స్, జాతీయ మానవ హక్కుల సంఘ సభ్యులు అధ్యకుడిని అని తెలంగాణ రాష్ట్రం నుండి ఐడెంటి కార్డు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మెహర్ బాబా జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ లో ఎటువంటి హోదా లేదని ఈ ప్రాంత ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని ఇటువంటి వారిని ఎవరైనా ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని ఆయన తెలిపారు. ఏజెన్సీ లోని గిరిజనులకు వ్యక్తిగత పనులు చేయిస్తానని నమ్మ బలికిన ఎవరు నమ్మవద్దని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ లు తెలిపారు




# పేరుపేరునా! ధన్యవాదాలు!.

### తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు

### బొర్రా నరేష్ కుమార్!..



వి.ఆర్.పురం,జనవరి24(నేటిశుభోదయ ప్రతినిధి)వరరామ చంద్రా పురం మండలంలో శుక్రవారం జరిగిన,ప్రజా ధర్బార్, పరామర్శలు, కొత్తగా పార్టీలో చేరికలు,రంపచోడవరం నియోజకవర్గ, శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,పర్యటనను మీడియా మాధ్యమాలలో ప్రచు ప్రచురించి ప్రజలను ప్రజాదర్బార్ కార్యక్రమానికి,భారీ సంఖ్యలోవచ్చి తమసమస్యలపై విన్నపాలు వివరించి పర్యటన కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లి మాకార్యక్రమాన్ని విజయవంతంలో కృషిచేసిన కీలకపాత్ర పోషించినపాత్రికేయ సోదరులందరికీపేరు,పేరునా,ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.మీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్.

# వెంకన్న కొండపై ఘనంగా లక్ష తులసి పూజ



నేటిశుభోదయ-గోకవరం.: బ్రహ్మోత్సవాలలో భాగంగా గోకవరం మండలం తంటికొండ వెంకటగిరి పై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఘనంగా లక్ష తులసి పూజ నిర్వహించారు. వేద పండితుల మంత్రోచరణల నడుమ ఆలయ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర సువర్ణ తులసి దంపతులు చేతుల మీదుగా లక్ష తులసి పూజతో పాటు వివిధ పవిత్ర నదుల జలాలతో స్వామివారికి అభిషేకం ఘనంగా నిర్వహించారు. కొండపై గోపూజలు నిర్వహించారు. ఉదయం తెల్లవారు జాము నుండి స్వామివారికి విశిష్ట పూజలు ప్రారంభమైనవి. స్వామివారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, చతుర్దశ కళశారాధన ,పంచామృత మండపారాధన ,కుంభ పూజ, మూర్తి ఆవాహన శ్రీవారు స్వామికి అభిషేకము , కుంకుమార్చన నిత్యోపాసన, మహాశాంతి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర హోమము, శ్రీ స్వామివారి మంత్రపుష్పముల పూజలు ఘనంగా పూజలు జరిగినవి అన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి చల్లా ఉదయ బాబు నాయుడు, ఆలయ గుమస్తా చిన్ని, ఆలయ కమిటీ అభివృద్ధి డైరెక్టర్లు బొ ట్ట రామకృష్ణ, చింతల నాగు, చప్పిడి పెంటరాజు,సుంకర వీరమణి చంటి, మల్లా అమ్మాజీ రమణ , ఏగి దుర్గాదేవి సాంబశివరావు భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.




# రైతును రాజు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

### వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను పంపిణీ చేసిన

### ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 24 నేటి శుభోదయ: కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతును రాజును చేసిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు.నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ యాంత్రికరణ పనిముట్ల పంపిణీ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ చేశామని,రైతు భరోసా,బోనస్ ఇచ్చామని అన్నారు.మన జిల్లాలో అత్యధికంగా వరి పంట పండిందని,అత్యధికంగా రైతులకు బోనస్ నిజామాబాద్ జిల్లా రైతులకు వచ్చిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సబ్సిడీ కింద వ్యవసాయ శాఖ రైతులకు 50 శాతంకు పనిముట్లను అందజేస్తుందని అన్నారు.ఈ పనిముట్లు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.నిజామాబాద్ రూరల్ నియోజవర్గంలో ఏడు మండలాల కలిపి 96 మంది లబ్ధిదారులకు వ్యవసాయ శాఖ నుండి వివిధ రకాల పనిముట్లను శాతం సబ్సిడీ కింద ఇవ్వడం జరిగిందని అన్నారు.సబ్సిడీ కింద ఇచ్చిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.వ్యవసాయమే దండగా అన్న గత ప్రభుత్వం,రైతులను పట్టించుకోవడానికి విమర్శించారు,కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతును రాజు చేసిందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.అనంతరం లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ ముప్ప గంగారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్,మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ సాయా రెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ రామ్ చందర్ గౌడ్,రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,వ్యవసాయ శాఖ అధికారి,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పిఎంఎస్హెచ్ ఆర్ ఐకొత్తపేట జడ్పీహెచ్ఎస్‌లో

# జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా

### బాలికల అభివృద్ధే దేశ ప్రగతికి మార్గం-ఎంఈఓ చంద్రశేఖర్




కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేశంపేట మండల పరిధిలోని పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ కొత్తపేట జడ్పీహెచ?స్?లో బాలికల సాధికారత లక్ష్యంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు చిత్రలేఖన పోటీలను ఏర్పాటు చేసి వారి సృజనాత్మకతను ప్రోత్సహించారు. పోటీల్లో బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ, బాలికలకు సమాన విద్యావకాశాలు కల్పించినప్పుడే సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందన్నారు. బాలికలు చదువులోనే కాకుండా కళలు, క్రీడలు, విజ్ఞానశాస్త్రం తదితర రంగాల్లోనూ ముందుకు రావాలని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు బాలికల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.పాఠశాల ఉపాధ్యాయులు బాలికల హక్కులు, భద్రత, విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# తాజ్ పూర్ లో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని

# ప్రారంభించిన డాక్టర్ యామిని శ్రుతి

### స్వంత ఖర్చులతో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసిన

### సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ని

### అభినందించిన గ్రామ ప్రజలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 24 (నేటి శుభోదయ)తాజ్ పూర్ గ్రామ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలకు అందుబాటులో ఒక ఆరోగ్య కేంద్రం ఉండాలన్న ఆలోచనతో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ జిల్లా వైద్యాధికారులను సంప్రదించి వారి స్వంత ఖర్చులతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరము పేరిట ఒక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి ఆరోగ్య కేంద్రం మన గ్రామపంచాయతి ఆవరణలోని పాత గ్రామ పంచాయతీ భవనం ఖాళీగా నిరూపయోగంగా ఉండడంతో ఆరోగ్య కేంద్రానికి అవసరమయ్యే విధంగా మరమ్మతులు చేయించి ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి ఆరోగ్య కేంద్రాన్ని భువనగిరి మండల వైద్యాధికారిని డాక్టర్ యామిని శ్రుతి చేతుల మీదుగా ప్రారంభించారు . గ్రామ ప్రజల సౌకర్యార్థం బొల్లెపల్లి వైద్య బృందం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని వారి వారి ఆరోగ్య సమస్యల గురించి వైద్య పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులను తీసుకున్నారు . ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ దంపతులను గ్రామ ప్రజలు అభినందించారు . ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే ఏకైక లక్ష్యంతో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు . విద్య , వైద్యం ఉచితంగా అందిన రోజే ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నారు . గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని ప్రతి రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ , గ్రామపంచాయతి పాలకవర్గం, సిబ్బంది,గ్రామ పెద్దలు, యువత, అంగన్వాడీ, ఆశ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డీకే అరుణమ్మకు వినతిపత్రం అందజేత



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని బీజేవైఎం మండల వైస్ ప్రెసిడెంట్ బాయిగడ్డ ఐలయ్య పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మను కలిసి వినతిపత్రం అందజేశారు. శనివారం పాలమూరు జిల్లా కేంద్రంలో బీజేపీ సీనియర్ నాయకులు బడక శివశంకర్?తో కలిసి ఆమె నివాసంలో ఈ వినతిని సమర్పించారు. భోదునం పల్లి గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు, రాత్రి వేళల్లో భద్రత కోసం హైమాస్ట్ లైట్ల మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి తక్షణమే నిధులు అవసరమని వివరించారు. అభివృద్ధి పనులు చేపడితే గ్రామ ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

ఆదివారం - 25 - నవంబర్ - 2025

## ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో రక్త పరీక్షలు అభినందనీయం

### విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్

### శ్రీ వెంకటేశ్వర రక్త పరీక్ష కేంద్రం ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ, జనవరి 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తూర్పు నియోజ?క?వ?ర్గం చుట్టుగుంట విశాలాంధ్ర రోడ్డు, శాతావాహ?న కాలేజీ ప్ర?క్క?న నూత?నంగా నెల?కొల్పిన శ్రీ వెంకటేశ్వర రక్త పరీక్ష కేంద్రం ప్రారంభోత్సవం శ?నివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజ?య?వాడ ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా హాజరై, ఫ్లోర్ లీడ?ర్ నెలిబండ్ల బాల స్వామితో క?లిసి ల్యాబ్?ను ప్రారంభించారు. అనంతరం పూజ కార్య?క్ర?మంలో పాల్గొన్నారు. ఈ కార్య?క్ర?మానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివ?నాథ్ కు క?టిక వెంక?ట కోటేశ్వ?ర?రావు పుష్ప?గుచ్ఛం అందించి స్వాగ?తం ప?లికారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువ?త కార్య?ద?ర్శి క?టిక వెంక?ట కోటేశ్వ?ర?రావు నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర ల్యాబ్ రోజురోజుకీ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఐదు ల్యాబ్?లను విజయవంతంగా నిర్వహిస్తూ, అతి తక్కువ ఖర్చుతో రక్త పరీక్షలు నిర్వ?హిస్తుండటం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని తెలిపారు. క?టిక వెంక?ట కోటేశ్వ?ర?రావు తనకు ఎంతో సన్నిహిత మిత్రుడని పేర్కొన్న ఎంపీ, భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్?లు స్థాపించాల?ని కోరుతూ, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య?క్ర?మంలో 25వ డివిజ?న్ ప్రెసిడెంట్ ర?మ?ణ?, 25వ డివిజ?న్ వైస్ ప్రెసిడెంట్ గోపాల?రావు 25వ డివిజ?న్ మ?హిళ అధ్య?క్షురాలు ల?క్ష్మీ, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీసెల్ అధ్య?క్షుడు సొంగా సంజ?య్ వ?ర్మ?, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్య?క్షుడు ప?రుచూరి ప్ర?సాద్, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్ర?ధాన కార్య?ద?ర్శి సాయి చ?ర?ణ్ యాద?వ్, టిడిపి నాయ?కులు బుజ్జి, కంఠ?మ?నేని రవీంద్ర?, ప?డాల గంగాధ?ర్ ల?తో పాటు త?దిత?రులు పాల్గొన్నారు.

## రాజానగరం ఎమ్మెల్యే 'బత్తుల'కి

### తిరుమల తిరుపతి స్వామి వారి 'తిరుప్పావడ సేవ ప్రసాదాలు అందజేసిన డా.అడపా శ్రీనివాస్..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె); తిరుమల - తిరుపతి దేవస్థానం శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి వారి తిరుప్పావడ సేవ (అన్నకూటాత్సవం) సేవలో ఘనాపాటి వేద పండితుల ఆశీర్వాదం అనంతరం వారి చేతుల మీదుగా తీసుకున్న ప్రసాదాలను శనివారం రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కి జనసేన పార్టీ సీనియర్ నాయకుడు డా.అడపా శ్రీనివాస్ అందజేశారు.. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇంత గొప్ప తిరుప్పావడ సేవలో పాల్గొనడం... శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నేత్ర దర్శనం, నిజరూప దర్శనం కంటే కౌస్తుభ్యం జంధ్యం, బుగ్గ క్రింద కర్పూరపు దిష్టేచుక్క మాఘ మాసంలో రథసప్తమి ముందు రోజుల్లో ఇంతటి గొప్ప సేవ అదృష్ట భాగాన్ని దక్కించుకున్నందుకు ఎమ్మెల్యే బలరామకృష్ణ ప్రత్యేక అభినందనలు తెలిపారు. శ్రీనివాస్ ఎంతో అదృష్టం చేసుకున్నారని భావిస్తున్నట్లు ఎమ్మెల్యే బలరామకృష్ణ వ్యాఖ్యానించారు. అలాగే 'బూరుగుపూడి డాక్టర్' అడపా శ్రీనివాసుకి కూటమి నాయకులు, జనసైనికులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి నేత గణేష్ ముదిరాజ్ చొరవతో చెత్త తొలగింపు..



మియాపూర్ నేటి శుభోదయ ప్రతినిధి: మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మక్త లక్ష్మీ వెంకట నగర్ లో చెత్త బాగా పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తుండడం తో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం గమనించిన బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్, స్థానికులు కలిసి మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేయగా వారు స్పందించి చెత్తను అక్కడి నుండి తరలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని ప్రజలను కోరారు. పిర్యాదు చేసిన వెంటనే స్పందించి, చెత్తను ఎక్కడ నుండి తరలించిన మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.


## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి కంబాల పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం



నేటి శుభోదయం-గోకవరం.: మండల కేంద్రమైనా గోకవరం గ్రామం ఇండియా బ్యాంకులో పనిచేస్తున్న తన్నీరు సత్యనారాయణ కొంతకాలం నుంచి ఆరోగ్యంతో బాధపడుతున్నాడు. శనివారం గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీకార్యాలయానికి వచ్చి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి సహాయం చేయాలనీ కోరాగా. స్పందించిన ఆయన పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బాదంపూడి కిషోర్, ఉల్లి చిన్నబాబు పాల్గొన్నారు.

## హాఫీజ్ పేట్ కాయిదమ్మ కుంట చెరువు వాకింగ్ ట్రాక్ త్వరలో అందుబాటులోకి..

### ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..ఎన్నో సంవత్సరాలుగా స్థానికుల కలగా ఉన్న హాఫీజ్?పేట్ కాయిదమ్మ కుంట చెరువు సుందరీకరణ ప్రాజెక్ట్ తుది దశకు చేరుకుంది. స్థానిక శాసనసభ్యులు పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ, ఇంచార్జ్ చైతన్య , గౌతమ్ గౌడ్ ల విశేషమైన కృషి మరియు శ్రమతో ఈ ప్రాజెక్ట్ వేగంగా పూర్తవుతోంది. చెరువు పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చేందుకు విస్తృతమైన సుందరీకరణ పనులు చేపట్టారు.వాకింగ్ ట్రాక్ కాలనీవాసులు మరియు గ్రామస్తుల ఆరోగ్య, వినోద అవసరాల కోసం ఒక ఆధునిక వాకింగ్ ట్రాక్ నిర్మించబడింది. ప్రయోజనాలు ఈ అభివృద్ధి పనులు భూగర్భ జలాల పునరుద్ధరణకు మరియు స్థానిక జీవవైవిధ్యానికి దోహదం చేస్తాయని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ తేదీ మరియు సమయ వివరాలు అతి త్వరలోనే అధికారికంగా ప్రకటించబడతాయి అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# ఆడపిల్లలు లక్ష్మీ స్వరూపిణీలు

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 24 నేటి శుభోదయ:ఒక కుటుంబంలో మహిళలు,ఆడపిల్లలు ఉంటే లక్ష్మీ స్వరూపిణిలు అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.నగరంలోని అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి,అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ..కుటుంబంలో ఒక మహిళ చదువుకుంటే ఒక తరం బాగుంటుందని అన్నారు.కుటుంబంలో ఆడపిల్లలు ఉంటే తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా ఉన్నారని,ఆడపిల్లల్ని మగ పిల్లలతో




సమానంగా చదివిస్తున్నారని అన్నారు.నేటి ఆడపిల్లలు రేపటి భారతమాతలని,సేవారంగంలో మహిళలు దూసుకుపోతున్నారని అన్నారు.పదవ తరగతి,ఇంటర్లో బాలికలదే పై చేయి ఉంటుందని,తర్వాత పై చదువులకు ఆడపిల్లలు డ్రాప్ అవుట్ అవుతున్నారని అన్నారు.బాలికలను మంచిగా చదివిపిస్తే కుటుంబాన్ని చక్కదిద్దుకొని సరస్వతి దేవి,లక్ష్మీదేవి ఉంటుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు పెద్దపీట వేసిందని అన్నారు.ఉత్తర భారతదేశంలో బేటి బచావో బేటి పడావో ఉంటుంది కానీ దక్షణ భారత దేశంలో బాలికలకు ఉన్నత స్థానం ఉందని అన్నారు.బాలికల అభిరుచిను బట్టి చదవించి నచ్చిన వృత్తిలో స్థిరపడేటట్లు చూడాలని తల్లిదండ్రులను కోరారు.చిన్న వయసులోనే పెళ్లిలు చేస్తే భర్త చేసే పనిని భార్య చేస్తుందని,అదే వృత్తి లో కొనసాగుతుందని అన్నారు.18 సంవత్సరలాకు పెళ్లి చేయడం వల్ల ఆడపిల్లల చదువు కుంటుపడి,కుటుంబం అభివృద్ధి చెందాని అన్నారు.ఇంటర్మీడియట్ తర్వాత పై చదువులు చదివించి ఐటీ రంగంలో గానీ సేవారంగంలో గాని,ఉపాధ్యాయ రంగంలో గానీ మహిళలు ఉన్నారని అన్నారు.మహిళా అంటే సృష్టికి మూలమని, భారత్ మాతను మాతగా ఉంటామని అన్నారు.నిజామాబాద్ జిల్లాలో ఎంతమంది బాలికలు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాత సాధించాలని గుర్తు చేశారు.మానవత్ పూర్ణ,సౌందర్య,నికత్ జరీన్ వంటి బాలికలు అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతాలు సాధించాలని అన్నారు.బాలికలకు పౌష్టికాహారం, నాణ్యమైన ఆహారం అందించి బాలికలని రక్షించాలని అన్నారు.ఈ సందర్భంగా యువ కిశోర బాలికలకు జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాదించిన బాలికలను సన్మానించి మెమంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ చైల్డ్ రైట్ కమిషనర్ నెంబర్ పద్మలత,జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి రసూల్ బి,జిల్లా స్పోర్ట్స్ అధికారి పవన్ కుమార్,చైతన్య,సిడిపిఓ జ్యోతి,సౌందర్య,పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయా రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్,యూత్ నాయకులు ఉమ్మజి నరేష్,ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్,సొసైటీ అధ్యక్షులు రామచంద్ర గౌడ్,యువ కిశోర బాలికలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషిచేయాలి

### పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక తరగతుల నిర్వహణ సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని/సుల్తానాబాద్, జనవరి- 24 నేటి శుభోదయ: ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందెలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ



హర్ష సుల్తానాబాద్ మండలంలోని పూసాల లోని ఎంపిపిఎస్, పల్లెదవాఖానా , భూపతి పూర్ లోని కేజీబీవీ, బీసీ బాలుర గురుకుల



పాఠశాల, సుల్తానాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా, గర్రెపల్లి లోని ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూపతి పూర్ కేజీబీవీ లోని 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహించి ప్రతి ఒక్కరికి 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేజీబీవీ కాంపౌండ్ వాల్, మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అన్నారు. పూసాల ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రాథమిక విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేశారు. ప్రాథమిక విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం ద్వారా హాజరు నమోదు చేయాలని అన్నారు. పాఠశాలలో ఎఫ్. ఎల్. ఎన్ అమలు పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గర్రెపల్లి లోని ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలలో జరుగుతున్న పర్యావరణ పరీక్షను కలెక్టర్



పరిశీలించారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని, రాబోయే పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా రెగ్యులర్ స్టడీ అవర్స్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సుల్తానాబాద్ లోనే అంబేద్కర్ చౌరస్తా నుంచి గట్టెపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు సజావుగా నిర్వహించాలని, విస్తరణ లో భాగంగా ఇండ్లు కోల్పోయిన ప్రజలను తరలించి పాత ఇండ్ల కూల్చివేత పనులు రెండు రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ ఆసుపత్రి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ తాహసిల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎం.పీ.ఓ. సమ్మిరెడ్డి, ఆర్డబీ డీఈ రవి కిరణ్, ఏఈ గుణ శేఖర్ రెడ్డి,కేజీబీవి ఎస్.ఓ స్వప్న , ఏఈపిఆర్ ,బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# భవిష్యత్తు టెక్నాలజీ లో ఏఐ ది కీలక పాత్ర

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్

### కృత్రిమ మేధ ప్రపంచ భవిష్యత్తును శాసించబోతోంది : ఎంపీ

### ఏఐ నైపుణ్యాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు : ఎంపీ పుట్టా మహేష్ కుమార్

### ప్రభుత్వ కాలేజీలు, స్కూళ్లలో ఉచితంగా ఏఐ పాఠాలు

### జంగారెడ్డిగూడెం, రాజవరం ప్రభుత్వ కళాశాలలో ఏఐ ల్యాబ్ లను ప్రారంభించిన ఎంపీ

### క్వాంటమ్ వ్యాలీతో ఏపీ రూపు రేఖలు మారనున్నాయి

### వ్యవసాయం, విద్య, ఉపాధి, ఆరోగ్యానికి కృషి



ఏలూరు, ఢిల్లీ, నేటి శుభోదయ ::: విద్యార్థులలో నైపుణ్యాల మెరుగుదలకు ఏఐ ల్యాబ్స్ ఏర్పాటుపై దృష్టి పెట్టామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొయ్యలగూడెం మండలం రాజవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్స్ ను ఎంపీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలోని యువతకు విద్యతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే విధంగా కృత్రిమ మేధ నైపుణ్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఏఐ ల్యాబ్స్ ను ప్రోత్సహిస్తున్నామన్నారు. విద్యార్థి దశలోనే యువతకు ఏఐ నైపుణ్యాలు అందించేందుకు ఏలూరు పార్లమెంట్ పరిధిలో 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేయించే కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విజన్ కు అనుగుణంగా, ఏలూరు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నైపుణ్యాలు నేర్పించి వారికి ఉన్నతమైన భవిష్యత్తు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని చెప్పారు. ఇందులో భాగంగా మొదటి దశలో 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ల వల్ల కళాశాల/పాఠశాలల్లో చదువుతున్న సుమారు 3000 మంది విద్యార్థులకు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏఐ సంబంధిత నైపుణ్యం నేర్చుకుని, తద్వారా ఉన్నతమైన ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. అంతే కాకుండా అదే కళాశాల/పాఠశాలలో చదివి, ఏఐ పట్ల ఆసక్తి ఉన్న పూర్వ విద్యార్థులకు కూడా స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా ఏఐ నైపుణ్యాన్ని నేర్పిస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. తాను చదువుకునే సమయంలో కంప్యూటర్ నేర్చుకున్నానని, ఇప్పటి విద్యార్థులు కంప్యూటర్ తో పాటు ఏఐ పరిజ్ఞానాన్ని పొందవలసిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో జాబ్ స్కిల్స్ లో ఏఐ పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత ఐటీ విద్యా మంత్రి నారా లోకేష్ ల పట్టుదలతో అమరావతిలో ఏర్పాటు కాబోతున్న క్వాంటమ్ వ్యాలీతో ఏపీ రూపు రేఖలు మారనున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు ఏఐ లాబ్స్ ఏర్పాటుకు సీఎస?ర్ కింద రెండున్నర కోట్ల విలువైన ఏఐ కంప్యూటర్ ల్యాబు పరికరాలు అందించిన ఓఎన్ జిసి సంస్థకు, తన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపకరించే ఈ ప్రాజెక్టులో భాగస్వామిగా పనిచేస్తున్న ఓఆర?ర్ సి స్వచ్ఛంద సంస్థకు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని విద్యార్థులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా సరికొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయిలకు ఎదగాలని కోరుకుంటున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులతో ఎంపీ ముఖాముఖి మాట్లాడారు. ఈ సమయంలో కాలేజీలో అవసరాలను కొందరు విద్యార్థులు కాలేజీ కోసం ఒక ఆడిటోరియం, పీజీ సెంటర్, రోడ్లు వంటి కొన్ని మౌలిక అవసరాలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై స్పందించిన ఎంపీ కాలేజీకి కావలసిన సైకిల్ స్టాండ్, ఏసీ సౌకర్యం, టేబుల్స్ కోసం తక్షణం 5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. టెక్నాలజీ ఉపయోగించుకుని కొత్త ఆవిష్కరణలు చేసే ప్రతిభ గల విద్యార్థులు ముందుకు వస్తే టాటా ఇన్నోవేషన్ సెంటర్ కి పంపించడం ద్వారా వారి కలలు నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. పోలవరం నియోజకవర్గంలో నేవీ డిపో ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నానని, దీనికి అందరూ సహకరించాలని ఎంపీ కోరారు. జంగారెడ్డిగూడెంలో జరిగిన కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కిశోర్, పార్టీ అధికార ప్రతినిధి శేషు, రాజవరం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసరావు, స్థానిక నేతలు, ఓఆర్ ఆర్ సి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలయ కమిటీ నూతన ఛైర్మెన్ కుమ్మరి సత్యనారాయణకు ఘన సన్మానం



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని పోమాల్?పల్లి--కొండారెడ్డిపల్లి గుట్టపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతనంగా నియమితులైన ఆలయ కమిటీ ఛైర్మెన్ కుమ్మరి సత్యనారాయణను వట్టెల లింగం యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వట్టెల లింగం యాదవ్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఛైర్మెన్ కృషి చేయాలని ఆకాంక్షించారు.సన్మాన కార్యక్రమంలో యూత్ నాయకులు ఇటమోని శేఖర్ యాదవ్, ఇటమోని మధు యాదవ్, బుర్రి సంతోష్ గౌడ్, మనీష్ గౌడ్, గణేష్ యాదవ్, బన్నీ, చింటూ తదితరులు పాల్గొని నూతన ఛైర్మెన్?కు శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు నందు శనివారం అక్రమంగా తరలిస్తున్న 6కేజీల గంజాయి నీ చింతూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు 3 లక్షలు ఉంటుందని ఎస్సై రమేష్ తెలిపారు.ఒరిస్సా రాష్ట్రం నుండి కర్నూలు జిల్లాకు తరలిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.అలాగే పట్టుబడ్డ నిందితుని వద్ద ఒక ఫోన్ ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేడు మన్సంపల్లి చౌరస్తాలో నిరసన కార్యక్రమం మల్లేష్ యాదవ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మన్సంపల్లి చౌరస్తాలో ఉదయం 9.30 గంటలకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్?ర్) మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల కో-ఆర్డినేటర్ సిద్ధేశ్వర్ హాజరవుతారు. కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 25 వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసనలు, ఆందోళనలు కొనసాగించనున్నాం. కావున మండల సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మీడియా మిత్రులు ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని తెలియజేస్తున్నాం. మల్లేష్ యాదవ్ కోఆర్డినేటర్ -- కమిటీ చైర్మన్ మహేశ్వరం మండలం

## తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి ద్వారా కాంతి గంగారెడ్డి,శ్రీ భాషిత సుందర్ లకు నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ లో సభ్యత్వం,గుర్తింపు కార్డుల అందజేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 24 నేటి శుభోదయ: నిజామాబాద్ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో జరిగిన నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు,కాంతి పాఠశాల చైర్మన్ గంగారెడ్డి,శ్రీ భాషిత పాఠశాల చైర్మన్ పోలపల్లి సుందర్ లకు గుర్తింపు కార్డులు అందజేశారు.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని ప్రతిష్టకరమైన మేధావులు,విద్యావంతులు,వ్యాపారవేత్తలు,డాక్టర్లు,ఇంజనీర్లు,సామాజిక వేత్తలను కలుపుకొని ఈ కౌన్సిల్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని,సభ్యులు జిల్లా పోలీసు యంత్రాంగంతో కలిసి,జిల్లాలో జరిగే సైబర్ నేరాలు,మహిళలు- బాలికల పై జరుగుతున్న నేరాలు,ట్రాఫిక్ నియంత్రణ ఇలా ప్రజలకు కలిగించే అసౌకర్యాలను అడ్డుకొనేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కౌన్సిల్ ను స్థాపించామని డిజిపి తెలిపారు.ఈ కౌన్సిల్ సభ్యులందరిచే ప్రమాణస్వీకారము చేయించి గుర్తింపు కార్డులను అందజేశారు.ప్రతి ఒక్క సభ్యుడు తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి,ఒక నవసమాజానికి తోడ్పాటును అందించాలని ఆకాంక్షించారు.పోలీస్ ఉన్నతాధికారులు తమను నమ్మి,ఇంతటి బృహత్ బాధ్యతలను ఆర్మూర్ పట్టణం నుండి మా ఇద్దరికి మాత్రమే అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,వారి ఆశయాలకు అనుగుణంగా తమ బాధ్యతలను నిర్వహిస్తామని,సభ్యులు కాంతి గంగారెడ్డి,శ్రీ భాషిత సుందర్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిజిపి,మల్టీ జోన్ వన్ ఐజిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి,సిపి సాయి చైతన్య,అడిషనల్ డిసిపి బసవ రెడ్డి,కౌన్సిల్ జనరల్ సెక్రటరీ డా.శీలం కవితా రెడ్డి,పలువురు పోలీస్ అధికారులు,సిబ్బంది,కౌన్సిల్ సభ్యులు,మెడికల్ కళాశాల విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.




## 18 వేల రూపాయలతో గన్నవరం ప్రాథమిక పాఠశాలలోని 80 మంది విద్యార్థిని విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ అభినందనీయం

### వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు




వైరా నేటి శుభోదయ: మహబూబాబాద్ వాస్తవ్యులు ఉపేందర్, రమేష్, అశోక్, అంజద్, యాదగిరి సహకారంతో 18 వేల రూపాయలతో వైరా మండలం గన్నవరం ప్రాథమిక లిపాఠశాలలోని 80 మంది విద్యార్థినీ విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ చేయడం నిజంగా అభినందనీయమని వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.లత మేడం పాఠశాలకు గత సంవత్సరం ఇదే మిత్రుల సహకారంతో విద్యార్థులకు షూస్ అందించి పాఠశాల అభివృద్ధిలో విశేషమైన కృషిచేశాని,పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరుగుదల గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి చాలా తేడాకనిపించిందనితెలిపారుపాఠశాలలోని విద్యార్థులు విద్యా ప్రమాణాలలో ముందు వరుసలో ఉన్నారని హెచ?ం, స్టాఫ్నిఅభినందించారు.ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ, గన్నవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ఏసు, ఎపిపిసి చైర్మన్ వజ్రమ్మ గారు, పాఠశాల స్టాఫ్ శ్రీహరి, చంద్రశేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ఆకలి తీర్చాలనే ఆలోచన చాలా గొప్పది...

### గ్రామీణ బిడ్డ ఇంత సాహసం చేయడం సంతోషం

### దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలే

### ఏటా నావంతుగా రూ.50వేల ఆర్థికసాయం అందిస్తా

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్?






మంథని/భూపాలపల్లి, జనవరి-24 నేటి శుభోదయ: అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి వచ్చే వారి ఆకలి తీర్చాలనే ఆలోచన చాలా గొప్పదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్? అన్నారు. జయశంకర్? భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రొఫెసర్? జయశంకర్? సార్? పౌండేషన్? ద్వారా ఉచిత భోజనం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి రోజు అందరి ఆకలి తీర్చుతున్న ఐలి మారుతి సంకల్పం చాలా గొప్పదన్నారు. దాతలు సహకారం అందించకపోయినా భూమి, కారు అమ్మి ఇలాంటి సేవ చేయడం అభినందనీయమని అన్నారు. ఆస్పత్రికి ఎక్కువగా ఇబ్బందులతో ఉన్నవారే వస్తుంటారని, హడావుడిలో వచ్చి ఆకలితో ఇబ్బందులు పడుతుంటారని, అయితే ఆకలి తెలిసిన బిడ్డగా తనవంతుగా ఎంత వీలైతే అంతమంది ఆకలి తీర్చాలని మారుతి ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. అనాధ పిల్లలకు ఇళ్లు కట్టించినట్లు ఇటీవల సోషల్? మీడియాలో చూశానని ఆయన అన్నారు. తాను సైతం ఆకలి తెలిసిన బిడ్డగా పేదలకు సేవలందించానని, తన తల్లి పేరున అనేక సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎంత మంది వ్యాపారులు, సేవలు చేసేవారు ఉంటారని, దేవుడికి సమర్పించే కానుకల్లో కొంతభాగంగా ఇలాంటి సేవలు అందించే వారికి ఇస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను సైతం తనవంతుగా ప్రతి ఏటా రూ.50వేలు ఫౌండేషన్?కు సేవా కార్యక్రమాల నిర్వహణకు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు అందరి సహకారం అవసరమని, తాను ఇలాంటి సేవ చేసే వారికి అవసరమైన ప్రోత్సాహం అందిస్తానని ఆయన చెప్పారు. ఆనాడు తన తల్లి ఇంటికి వచ్చిన వాళ్లకు గంజి, అంబలి పోసేదని గొప్పగా వీధి వాళ్లు చెప్పుంటారని, ఈ క్రమంలోనే తాను తన తల్లి పేరున సేవలు అందించానని తెలిపారు.స్వచ్ఛందంగా సేవ చేస్తూ పేదవారి ఆకలి తీర్చేవారికి దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# బి ఆర్ ఎస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కట్టా స్వరూప రాణి ఖరారు

### మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టత ఇచ్చినట్లు సమాచారం

### ఐదో వార్డులో బిఆర్ఎస్ లొల్లి




వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో సమీపిస్తుండటంతో వైరా బి ఆర్ ఎస్ పార్టీలో విచిత్ర పరిస్థితి నెలకొంది. వైరా బి ఆర్ ఎస్ టికెట్ల కోసం పోటీ నెలకొంది వైరా లోని 5వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ తమకు మరల సిట్టింగ్ సీటు కేటాయించాలని పట్టు పట్టడంతో బిఆర?స్ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. కొన్ని వార్డులలో నిన్నగాక మొన్న గోడ దూకి వచ్చిన వారికి టిక్కెట్లు కేటాయిస్తే ఊరుకునేది లేదని పార్టీని వీడతామని కొంతమంది కార్యకర్తలు సన్నాహక సమావేశంలో నాయకులకు స్పష్టం చేసినట్టు తెలుస్తోంది కొన్ని వార్డులలో కొంతమంది ఆశలు ఆకాంక్షలు నెరవేర్చుకునే పరిస్థితి అల్లంత దూరాన వార్డుల్లో కనిపిస్తుండటం ఆ వార్డుల్లో పోటీ చేసేందుకు అవకాశం వస్తుందా రాదా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. జనరల్ మహిళ అయిన వార్డులలో కొంతమంది బిఆర్ఎస్ నాయకులు తమ జీవిత భాగస్వామి లను ఆ స్థానంలో కూర్చోబెట్టి పదవిని అనుభవించాలని చివరి ఆశలతో కలలగంటున్నారు ఆ కలలో సహకారం చేసుకునేందుకు ఎవరి వంతు ప్రయత్నాలు వారు చేస్తున్నారు ఇదిలా ఉండగా వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ చైర్మన్ అభ్యర్థినిగా మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు సతీమణి కట్టా స్వరూప రాణిని ఈ 5వ వార్డు నుంచి నిలబెట్టాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నిర్ణయించినట్లు తెలుస్తోంది పది సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ అనేక వ డుదుడుకులు ఎదుర్కొని ఉన్నానని 5వ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన నాకు టికెట్ కేటాయించాలని మాజీ కౌన్సిలర్ డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఒకసారి అవకాశం ఇచ్చామని మరల అక్కడి నుండి పోటీ చేయడానికి పార్టీ విముఖత చూపినట్లు తెలుస్తోంది ఎవరైనా పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి ఉండాల్సిందేనని కట్టుబడాల్సిందేనని నాయకులు చెప్పినట్లు తెలుస్తోంది . వైరా మున్సిపాలిటీ ఎన్నికల వ్యవహారాల్లో ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ కాంగ్రెస్ పార్టీలోని అసంతృప్తుల పైన కన్ను వేసింది. ఇది ఇలా ఉండగా ఇప్పటికే ఆ పార్టీ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని కూడా పూర్తి చేసింది మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ కాంగ్రెస్తో పొత్తు పెట్టుకోకుండా నిలువరించడంలో బిఆర్ఎస్ పార్టీ సక్సెస్ అయ్యింది. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంతర్గతంగా తమ పార్టీ చైర్మన్ అభ్యర్థిని కూడా ఖరారు చేసుకున్నట్లు తెలుస్తోంది వైరా మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు సతీమణి స్వరూప రాణి చైర్మన్ అభ్యర్థిగా ఖరారు అయినట్లు సమాచారం ఈ మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఒక స్పష్టతతో ఉన్నట్లు తెలుస్తోంది కాకుండా టిఆర్ఎస్ సిపిఎం పార్టీల పొత్తు కూడా ఖరారు అయినట్లు తెలుస్తోంది శుక్రవారం సాయంత్రం వైరాలోని బోడెపుడి భవన్లో సిపిఎం రాష్ట్ర జిల్లా నాయకులు మున్సిపాలిటీలోని నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వైరా మున్సిపాలిటీలో బి ఆర్ ఎస్ తో పొత్తు పెట్టుకోవాలని తెలుస్తోంది ఆరు వార్డులతోపాటు వైస్ చైర్మన్ తీసుకోవాలని సిపిఎం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే బిఆర్ఎస్ సీపీఎంకు నాలుగు లేదా ఐదు వార్డుల్లో పాటు వైస్ చైర్మన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది మరోవైపు టిఆర్ఎస్ కాంగ్రెస్లోని అసంతృప్తిని వైపు చూస్తోంది కాంగ్రెస్ గ్రూపు రాజకీయాల వల్ల వార్డు టిక్కెట్ రాని అసంతృప్తులను తమ వైపు తిప్పుకోవాలని బిఆర్ఎస్ ఎత్తుగడలు వేస్తోంది ఇది ఇలా ఉండగా టిఆర?స్ పార్టీలోనే కొంతమందికి సిపిఎం పార్టీతో పొత్తు ఖరారు ఇష్టం లేనట్లు తెలుస్తోంది ప్రతి వార్డులో అలకలు మొదలైనట్లు ప్రచారం జరుగుతుంది

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 7వ వార్డు అభివృద్ధి నా ధ్యేయం

### బిఆర్ఎస్ నాయకుడు ఎన్.సి. సంతోష్



గజ్వేల్ నియోజకవర్గం 24 జనవరి 2026 : నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు (ఎర్రవల్లి, సింగాటం) సర్వతోముఖాభివృద్ధికి తాను ఎల్లవేళలా ముందుంటానని బిఆర?స్ నాయకుడు ఎన్.సి. సంతోష్ ప్రకటించారు. వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయనకు స్థానిక ప్రజల నుండి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎన్.సి. సంతోష్ మాట్లాడుతూ.. ఎర్రవల్లి, సింగాటం గ్రామాల ప్రజలు నేటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని, కనీస మౌలిక సదుపాయాల కల్పనలో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మల్లన్న సాగర్ ప్రాజెక్టులో గ్రామాలు వదులుకొని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో విలీనం కావడం జరిగింది. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామినై, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని ఆయన హామీ ఇచ్చారు. వార్డులోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తానని స్పష్టం చేశారు. అలాగే వాటిలో నిరుద్యోగులకు ఉపాధి హామీలు ఇచ్చే విధంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని వాటిని ఉపయోగించుకొని యువకులు ఉపాధి అవకాశాలు కలిగే విధంగా కృషి చేస్తానన్నారు. 7వ వార్డు (ఎర్రవల్లి సింగాటం) లో వైకుంఠధామం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వైకుంఠధామం కోసం ప్రభుత్వంతో కొట్లాడైనా సరే స్థల ఏర్పాటు చేయించి నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానన్నారు. యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి క్రీడల్లో రాణించే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి వరకే విద్యా బోధన జరుగుతోందని, త్వరలో ఉన్నత విద్య (పదవ తరగతి) వరకు విద్యను అందించే విధంగా 100 శాతం కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా మల్లన్న సాగర్ ప్రాజెక్టులో గ్రామాలు కోల్పోయి కొంతమందికి వారికి రావాల్సిన ప్యాకేజీలలో ఇబ్బందులు ఉన్నాయని, వాటిని సాధ్యమైనంత వరకు కలెక్టర్ మరియు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

**ప్రజల నుండి వెల్లువెత్తుతున్న మద్దతు**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఎన్.సి. సంతోష్ పోటీ చేయాలని స్థానిక ఎర్రవల్లి, సింగాటం ప్రజలు ఏకగ్రీవంగా కోరుతున్నారు. వార్డులోని వివిధ కుల సంఘాల నాయకులు, యువజన సంఘాలు మరియు మహిళా సంఘాలు ఆయనకు తమ పూర్తి మద్దతును ప్రకటించాయి. సంతోష్ లాంటి విద్యావంతుడైన యువ నాయకుడు వార్డు బాధ్యతలు చేపడితేనే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని స్థానికులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కుల సంఘాల నాయకులు, వార్డు పెద్దలు, యువకులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# న్యాయపరమైన సమాధానం ఇస్తా డాక్టర్ మెతుకు ఆనంద్




నేటి శుభోదయ వికారాబాద్ 24 జనవరి : మెతుకు ఆనంద్ తనపై జారీ చేసిన నోటీసులపై స్పందిస్తూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. “మేము కూడా నోటీసులు ఇవ్వాలంటే ఇవ్వగలం, అలాంటి వాటికి భయపడే అవసరమే లేదు. ఇది అసలు చర్చకు అర్హమైన విషయం కూడా కాదు” అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని తాము బయటపెడుతున్నందుకే ప్రజల దృష్టిని మళ్లించడానికి ఈ నోటీసులు పంపిస్తున్నారని ఆయన ఆరోపించారు. అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ తనపై 10 కోట్ల రూపాయల నష్టపరిహారం దావా వేశారని పేర్కొన్న మెతుకు ఆనంద్, స్పీకర్ పదవిలోకి రాకముందు, వచ్చిన తర్వాత కూడా ప్రసాద్ కుమార్ తనపై అనేక ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. ఆ ఆరోపణలన్నింటినీ పరిగణలోకి తీసుకుంటే, తనే ప్రసాద్ కుమార్?పై 100 కోట్ల రూపాయల నష్టపరిహారం దావా వేయాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ల విషయంలో కూడా ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రిజర్వేషన్లను తమకు అనుకూలంగా మార్చుకున్నారని ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతోందని, వికారాబాద్?లో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఇదే అభిప్రాయంతో ఉన్నారని అన్నారు. ఒకరిద్దరి కోసం మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లను మార్చారని, మొత్తం వ్యవస్థనే అతలాకుతలం చేశారని ప్రజలు అంటున్నారని తెలిపారు. గౌరవప్రదమైన పదవులు ఒకే కుటుంబానికే పరిమితమా అనే ప్రశ్నను లేవనెత్తిన ఆయన, ఇతర వ్యక్తులకు కూడా అవకాశం ఇవ్వాలని తాను కోరుతున్నానని చెప్పారు. తమకు సంబంధించిన అన్ని అక్రమాలు, లీలలను కచ్చితంగా బయటకు తీసుకువచ్చి నిరూపిస్తామని హెచ్చరించారు. ఈ అంశంపై ఎప్పుడు స్పందించాలో అప్పుడే తగిన విధంగా స్పందిస్తానని మెతుకు ఆనంద్ స్పష్టం చేశారు.

## పోమాల్ పల్లిలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ముగ్గుల పోటీలు



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: గుమ్మానికి తోరణాల అందం, వాకిలికి ముగ్గుల అందం ఎంత ముఖ్యమో, కుటుంబానికి-సమాజానికి మహిళలు అంతే కీలకమని ఉప సర్పంచ్ బుర్రి భూపాల్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కేశంపేట మండలం పోమాల్?పల్లి గ్రామంలో నూతన సర్పంచ్ పాలకవర్గం, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి సంయుక్త ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రం ముందు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే తల్లులలో గుగ్గిళ్ల చందన మొదటి స్థానంలో, ఏర్పుల అఖిల రెండో స్థానంలో, పెబ్బే మంజుల మూడో స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా మహిళలు వేసిన ముగ్గులు ప్రశంసనీయమన్నా

## తనకు ఆంజనేయులు దంపతులను సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి



గజ్వేల్ నియోజకవర్గం 24 జనవరి 2026 : నేటి శుభోదయ: శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తనకు ఆంజనేయులు దంపతులకు అందజేసి వారిని ఘనంగా సన్మానించిన ఆధ్యాత్మిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, మరియు అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం, వివిధ ప్రత్యేక పూజలు 1-02-2026 తేదీ ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు

## 9వ వార్డులో ఎమ్మెల్యే పర్యటన





వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ పరిధిలో 9 వార్డు నందు ఇందిరమ్మ కాలనీ, రాజశేఖర్ నగర్, సుందరయ్య నగర్ లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న వైరా ఎమ్మెల్యే మాలు రామదాసు నాయక్ పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర శ్రీధర్, కట్ల సంతోష్, పొదిలి హరినాథ్, చెరుకూరి కిరణ్, పమ్మి అశోక్, కట్ల నాగరాజు, పాలేటి నరసింహారావు, ఎడ్లపల్లి వీరయ్య చౌదరి, ఎస్డి అన్వర్ పాషా

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో కూలీగా మారిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్..



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించి నేరుగా ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న గౌరవ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా వైరా మున్సిపాలిటీ ఏడో వార్డ్ నందు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతుంటే అక్కడున్న కూలీలను ఇంటి యజమానిని అడిగి ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న లోపాలను అడిగి తెలుసుకున్నారు దాంట్లో భాగంగా వారు మాకు చాలా చక్కగా ఉంది ఇట్లాంటి స్కీమ్ పెట్టడం మా అదృష్టమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా అక్కడ కూలీలతో కలిసి బొచ్చ మోసి కూలీగా మారిన గౌరవ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

### ఎంజీ ఎన్ ఆర్ జీ ఏ చట్టాన్ని పూర్తి స్థాయిలో పునరుద్దరించాలి
### ప్రజల హక్కును తిరిగి కల్పించడంతో పాటు పంచాయతీల పాలనాధికారాన్ని పునరుద్దరించాలి




ఆసిఫాబాద్ జనవరి 24, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఆదేశాల మేరకు అసిఫాబాద్ పార్టీ ఇంచార్జి అజ్మీర శ్యామ్ నాయక్ ఆధ్వర్యంలో రెబ్బెన మండలంలోని రాజారాం గ్రామ పంచాయతీలో వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని గ్రామ ప్రజలకు ఈ చట్టం ద్వారా కలిగే దుష్పరిణామాల గురించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ చెన్న సోమశేఖర్ ఆధ్వర్యంలో రాజారాం గ్రామ సర్పంచ్ లక్ష్మీ పురుషోత్తం గ్రామస్తులతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు జరిగే నష్టాల వివరణ. మొదటిది ఇప్పటికే ఉన్న నిరుద్యోగ వ్యవస్థ ఇంకా పెరుగుతుంది మరియు కూలీలను దోపిడిలు చేయడం వలన వలసలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశాలు చాలా ఉన్నాయి. మహిళల ఉపాధి కోల్పోయి దళిత ఆదివాసీ కుటుంబాలు తీవ్రంగా నష్టపోతారు అలా వలసలు వెళ్ళినప్పుడు గ్రామాలు కాలి అయినప్పుడు గ్రామంలో నిర్మించే ఆస్తులపై ప్రజల హక్కులు కోల్పోతారు ఇలా ఎటు చూసిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు తెలియకుండా తీరని నష్టాన్ని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజల కోసం న్యాయ పోరాటం చేస్తున్నామని ఈ కార్యక్రమ సభ ముఖాన తెలియచేయడమైనది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేసరి కిషన్ గౌడ్ రాజారం సర్పంచ్ పూదరి లక్ష్మి పురుషోత్తం. ఉప సర్పంచ్ శ్రీధర్ మాజీ సర్పంచులు చెన్న సోమశేఖర్ మనం కార్తీక్ రత్నం, వెంకటి శ్రీకాంత్, మాజీ జెడ్పిటిసి వేముల సంతోష్, మాజీ ఎంపీటీసీ మద్దెల సురేందర్, రాజు సీనియర్ నాయకులు చిరంజీవి గౌడ్, పూదరి హరీష్, మహేష్, శంకర్, చిట్యాల శంకర్, ఓరగంటి గణేష్, మహేష్, కోటేష్ నగేష్ రత్నం ఆనందరావు కోట తిరుపతి నాగరాజు శంకర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కమల్నాథ్ రెడ్డి సాయి ఎర్రం తిరుపతి గుండా రవీందర్ ఇంగు శశి కిరణ్ పిరిసింగుల రాజన్న దేవరకొండ సంతోష్ డోంగ్రి ప్రణయ్ వార్డు సభ్యులు జూపాక రాజేశ్వరి పూదరి వెంకటేష్ అనిల్ మరియు గ్రామస్తులు మహిళా నాయకురాలు డోంగ్రి పద్మ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాం అండగా ఉంటాం ఆశీర్వదించండి

### మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే

వైరా నేటి శుభోదయం:: వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు ఏడూ ఎనిమిది తొమ్మిది వార్డులలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా పార్టీ



అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ముందుగా దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ద్వారకా నగర్ నుండి వీధి వీధి తిరుగుతూ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో ఉన్న ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులలో ఉన్న చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అప్పటికప్పుడు అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. వార్డులలో వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ వస్తున్నాయా రావడం లేదా అని ఆరా తీసి వృద్ధులతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.



ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పిస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా వైరా మునిసిపాలిటీలో సుమారు 70 కోట్ల రూపాయల నిధుల మంజూరు తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కూడా చేశామని త్వరలోనే ఆ పనులు పూర్తి చేస్తామని. అలాగే మధిర రోడ్డు నుండి తల్లాడవైపు నూతనంగా మరో రోడ్డు నిర్మాణాన్ని చేపడతామని మున్సిపాలిటీలో షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్మాణం కూడా చేపట్టి మున్సిపాలిటీని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని .రింగ్రోడ్డు సెంటర్ నుండి రిజర్వాయర్ వైపు వెళ్లే మార్గానికి సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేశామని. సైడ్ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచే విధంగా డ్రైనేజీలు నిర్మాణాన్ని కూడా నిధులు మంజూరు చేశామని. ఆయన వార్డులోని ప్రజలతో మాట్లాడి అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళల అండగా ఉండాలని రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రచారం చేశారు. మాటూరు పేట బ్రాహ్మణపల్లి వార్డులలో మహిళలు తమకు ఇందిరమ్మ చీరలు కావాలని అడగడంతో వెంటనే ఫోన్లో ఉన్నతాధికారులతో మాట్లాడి రెండు మూడు రోజులలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్రాహ్మణపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి స్లాబ్ పనులు చేస్తున్న కూలీలతో కలిసి ఎమ్మెల్యే పని చేయడం లబ్ధిదారుడి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. స్వయంగా తమ ఇంటి వద్దకు వచ్చి ఎమ్మెల్యే పని చేయడం సంతోషంగా ఉందని ఇలాంటి ఎమ్మెల్యే ని ఇంతవరకు చూడలేదని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్కెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి



సీతారాములు, మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్.పనితి సైదులు,. పనితి శ్రీను. పమ్మీ అశోక్. పొదిల హరినాథ్. ధర్నా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, కొప్పురావూరి శబరి, మిట్టపల్లి శ్రీనివాసరావు, ఎడ్లపల్లి వీరయ్య, పెద్దప్రోలు లక్ష్మయ్య కన్నెగంటి నాగేష్,.షేక్ అన్వర్, బత్తుల శ్రీను, వేముల రత్నాకర్. గుత్తికొండ వీరబాబు. గుడిమళ్ళ రత్తయ్య. గుడిమల్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంపై ముసురుకుంటున్న ఫాసిజం

### పాసింజం పై ఉదాసినత ను పౌర సమాజ వదలాలి
### చరిత్ర హెచ్చరిస్తోంది
### ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రసిద్ధ రాజకీయ విశ్లేషకుడు పరకాల ప్రభాకర్ శనివారం ఖమ్మం పట్టణంలో పి డి ఎస్ యు 23వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించిన సదస్సులో ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశంలో పెరుగుతున్న ఫాసిజంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశం ప్రమాదకర దశలోకి అడుగుపెడుతోందని ఆయన హెచ్చరించారు. ఎర్రకోటపై త్రివర్ణ



పతాకం ఇంకా ఎన్నాళ్లు ఎగురుతుందన్న ప్రశ్న ప్రజాస్వామ్యాన్ని నమ్మే ప్రతి ఒక్కరినీ కలవరపెడుతోందన్నారు. ఫాసిజం ఒక్కసారిగా ప్రజల్లోకి రాదని, ముందుగా మేధావులలోనే అది పాతుకుపోతుందని తెలిపారు. ఫాసిజాన్ని బలపరిచే ప్రధాన వర్గాలుగా మేధావులు, విద్యార్థులే మారతారన్నది చరిత్ర స్పష్టంగా నిరూపించిందన్నారు. జర్మనీలో ఫాసిజం అధికారంలోకి వచ్చిన సమయంలో ఆ దేశంలో ప్రపంచంలోనే అత్యున్నత స్థాయి విశ్వవిద్యాలయాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న వారిలో తొంభై శాతం మందికి పైగా నాజీ పార్టీ సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఆ కాలంలో నాజీ పార్టీ సభ్యత్వం ఎనభై లక్షలకు చేరిందని, కార్మిక సభ్యత్వం రెండు కోట్లకు పెరిగిందని వివరించారు. ఒక రాజకీయ శక్తి మొత్తం సమాజాన్ని ఎలా కబళించగలదో జర్మనీ చరిత్ర చెబుతోందన్నారు. నాజీ పార్టీ చేస్తున్నది తప్పు అని ప్రశ్నించిన పది లక్షల మందిని జైళ్లలో బంధించారని, నలభై వేల మందిని హతమార్చారని గుర్తు చేశారు. అత్యంత దుర్మార్గమైన విషయం ఏంటంటే నాజీ పార్టీకి ఫాసిజానికి



అండగా నిలిచింది మేధావి వర్గమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించాల్సిన వారు మౌనం వహించారని, విజ్ఞానం ప్రజలను కాపాడాల్సిన బదులు నియంతృత్వానికి ఆయుధంగా మారిందన్నారు. నేటి పరిస్థితులు కూడా ఇదే దిశలో వెళ్తున్నాయన్న హెచ్చరికను ప్రజలు గమనించాలన్నారు. ఫాసిజం ఎప్పుడూ జాతీయత పేరుతో, భద్రత పేరుతో, క్రమశిక్షణ పేరుతో వస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని స్పష్టం చేశారు. ఈ సదస్సులో పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కే పృథ్వి కార్యదర్శి అనిల్ నరేందర్ నాయకులు అఖిల్ నరసింహారావు వెంకటేష్ లక్ష్మణ్ రాకేష్ నరేందర్ నరసింహారావు సాయి వెంకటేష్ సాయి కావ్య దీక్షిత అనూష, విద్యార్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడామణులకు శుభాకాంక్షలు

### నేటి నుంచి ఖమ్మంలో సీనియర్ ఉమెన్ టి 20 క్రికెట్ టోర్నమెంట్
### ఖమ్మంలో క్రికెట్ క్రీడాభిమానులను అలరించనున్న ఇందిరాగాంధీ ఐదవ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్
### క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ను ఆవిష్కరించిన కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, నరేందర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయస్థాయి మహిళ క్రికెట్ పోటీల నిర్వహణ ఖమ్మం జిల్లాలో నిర్వహించుకోవడం తెలంగాణ సంప్రదాయంగా విరాజిల్లుతోందని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మిక్కిలి నేని మంజుల నరేందర్ అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నివాసంలో క్రికెట్ టోర్నమెంట్ కు చెందిన బ్రోచర్ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 25వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస?ర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏడు రోజులపాటు జాతీయస్థాయి ఇందిరాగాంధీ 5వ సీనియర్ ఉమెన్ టి-20క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్ లో సీనియర్ మహిళా క్రీడామణులు 08 రాష్ట్రాల నుంచి ఇప్పటికే క్రీడా మణులు చేరుకున్నారని మహిళల క్రీడా పోటీల నిర్వహణ అభినందనీయమని, నిర్వాహకులు మహమ్మద్ మతిన్, సందీప్ ఆర్య ల సేవలను ప్రశంసించారు. ఇప్పటికే క్రీడా పోటీల నిర్వహణ కోసం పలువురు దాతలు ముందుకు రావడం శుభ సూచికం అని, వారికి తమ తరపున పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతు న్నామని చెప్పారు. ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఇందిరాగాంధీ 5 వ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్ లో భాగంగా వీక్షకుల కోసం నాలుగు కెమెరాలతో ప్రత్యక్ష ప్రసారాలు ఉండ బోతున్నాయన్నారు. ఢిల్లీ, ఉత్తర్ఖండ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, విదర్భ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, రాష్ట్రాల సీనియర్ మహిళా క్రీడామణులు హాజరయ్యారన్నారు. ఖమ్మం నగరంలో జాతీయ స్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ జరగడం రాష్ట్రానికే గర్వ కారణం అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభ్యున్నతి సాధించాలన్నారు. క్రికెట్ క్రీడలో అపార అనుభవం కలిగిన మహమ్మద్ మతీన్ నేతృత్వంలో పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణలో చాకచక్యంగా క్రీడా పోటీలను విజయ పదంలో నడిపి, అపార అనుభవంతో ఈ క్రీడా పోటీలను మతీన్ జరుపనున్నారని పేర్కొన్నారు. మహిళా క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో మహిళ ఎంపైర్లతోనే క్రికెట్ క్రీడా పోటీల నిర్వహణ ఉండబోతుందన్నారు. మహిళా క్రికెట్ టోర్నమెంట్ ద్వారా ఖమ్మంలో క్రికెట్ క్రీడాభిమానులను ఇందిరాగాంధీ 5 వ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్ అలరించబోతుందన్నారు.

## వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జోజిపేట్ సర్పంచ్,ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 24 నేటి శుభోదయ: నందిపేట్ మండలం జోజిపేట గ్రామ సర్పంచ్ లలిత,ఉప సర్పంచ్ రవి లు పివిఆర్ భవన్ లో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.సర్పంచ్,ఉపసర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను వినయ్ కుమార్ రెడ్డికి వివరిస్తూ ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగింది.వినయ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా జోజిపేట్ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలూరు మండల అధ్యక్షులు,సర్పంచ్ ముక్కెర విజయ్,లిఫ్ట్ చైర్మన్ మోర్తాడ్ భోజరెడ్డి,పతాంజలి రమణ,కాంగ్రెస్ నాయకులు జితేందర్ రెడ్డి తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కాటారం మండలం లో పలు కుటుంబాలకు పరామర్శ

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని/కాటారం, జనవరి-24 నేటి శుభోదయ: మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం దంతాలపల్లి గ్రామంలో కోడపాక ప్రేమలత, కాటారం గ్రామంలో కోడెల సదానందం, కడారి సమ్మయ్య, బూడిద పల్లి గ్రామంలో సెనిగరం లింగమ్మ లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. వీరి వెంట బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.